విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం 19, డిసెంబరు 2024 | 8 పేజీలు

పరిహారం పెంపునకు రైతుల వినతి

కర్షకులతో జేసీ అతిథిసింగ్ సమావేశం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాయచోటి-చాగలమర్రి జాతీయ రహదారి నిర్మాణం పనులలో భాగంగా భూ నిర్వాసితులకు మెరుగైన పరిహారం చెల్లించాలని రైతులు కోరారు. బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ ఈ అంశంపై సంబంధిత ఎర్రగుం ట్ల, వీరపు నాయునిపల్లె మండలాల రైతులతో సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు నష్టపరిహారం మొత్తాలు మార్కెట్ విలువ కన్నా తక్కువగా ఉన్న నేపథ్యంలో తమకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్‌ను కోరారు. ప్రస్తుతం మార్కెట్‌లో భూముల ధరలు అధికంగా ఉన్నాయని వీటికి తక్కువ

-2లో

రిమ్స్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర:-కడప : స్థానిక రిమ్స్ సర్వజన ఆసుపత్రిని బుధవారం కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఐపి బ్లాకులో పలు విభాగాలను, ఆపరేషన్ థియేటర్‌ను ఆయన పరిశీఇంచారు. అనంతరం ఆర్థోపెడిక్ అఆపరేషన్ థియేటర్‌ను పరిశీలించి అక్కడ మౌలిక వసతులైన ఎక్విప్మెంట్స్, సదుపాయాల గురించి హెచ్ఓడి, సూపరింటెండెంట్ లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ బిల్డింగుకు వెళ్లి.. అక్కడి విభాగాలను పరిశీలించి సదుపాయలపై ఆరా తీశారు. ఎకో, టుడి, స్కానింగ్ సెంటర్లతో పాటు కార్డియాలజీ, క్యాథల్యాబ్, ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్, పోస్ట్ ఓపి, రికవరీ వార్డు లను పరిశీలించిన జిల్లా కలెక్టర్.. వైద్యులు, సిబ్బందితో మాట్లాడారు. అనంతరం సైకియాట్రిక్ హాస్పిటల్స్ బ్లాకులను తనిఖీ చేసి.. సంబందిత ల్యాబులు, పరికరాలు, డీ అడిక్షన్ వార్డు, సదుపాయాలను, అలాగే.. క్యాన్సర్ హాస్పిటల్ ను ఓపి, ఐపి లను పరిశీలించిన జిల్లా కలెక్టర్. కార్యక్రమంలో కలెక్టర్ వెంట పాల్గొన్న డిఎంహెచ్వో డాక్టర్.కె. నాగరాజు, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డా. బాలాంజనేయులు, ఏపీవీవీపీ జిల్లా కో ఆర్డినేటర్ డా. హిమదేవి, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.జీవి. రమాదేవి, రిమ్స్ ప్రిన్సిపాల్ డా.ఏ. సురేఖ, ఆర్ఎంఓ డా.వై. శ్రీనివాసులు, డిప్యూటీ ఆర్ఎంవోలు డా. రాజేశ్వరి, డా.శ్రీధర్,నర్సింగ్ సిబ్బంది ,పరిపాలన విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలు లేకుండా చేయడమే...

రెవెన్యూ సదస్సుల లక్ష్యం

కలెక్టర్ శ్రీధర్ చామకూరి

విశాలాంధ్ర- పీలేరు/ కలికిరి : జిల్లాలో భూ సమస్యలు లేకుండా చేయడమే రెవెన్యూ సదస్సుల లక్ష్యమని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. బుధవారం ఉదయం కలికిరి మండలం పారపట్ల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కలికిరి మండల తాసిల్దార్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలో భూ సమస్యలు లేకుండా చేసేందుకే రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లుగా పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులలో తాసిల్దార్, వీఆర్వో, సర్వేయర్, ఎండోమెంట్స్, అటవీ, తదితర శాఖలకు చెందిన అధికారులు అందరూ పాల్గొని పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పారపట్ల గ్రామానికి సంబంధించి మొత్తం 28 భూ సమస్యలు వచ్చాయని, వాటిని వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు. వెంటనే పరిష్కారం అయ్యే సమస్యలకు సదస్సు జరిగిన రోజే పరిష్కారం చూపిస్తున్నామని, కొన్ని సమస్యలకు నోటీసు ఇచ్చి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నా మని, మరికొన్ని సమస్యలను కుటుంబ సభ్యులే పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. పారపట్ల గ్రామంలో రి సర్వే పూర్తయిందని, రి సర్వే అనంతరం కొంతమంది రైతులు భూమి తక్కువగా నమోదయిందని అర్జీ సమర్పిం చారని అటువంటి సమస్యలకు పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో ఈ రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని, ఏ గ్రామంలో అయితే సదస్సు నిర్వహించబడుతుందో ఆ గ్రామ ప్రజలు రెవెన్యూ సదస్సును వినియో గించుకొని తమ భూ సమస్యలను పరిష్కారం చేసుకోవాలన్నారు. రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలను పరిష్కారం చేయడమే కాకుండా రెవెన్యూ సేవలను ఉచితంగా అందిస్తున్నామని, వాటిని కూడా సదస్సు జరిగే రోజు వినియోగించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 60 ఎకరాలకు దారి సమస్యకు పరిష్కారం చూపిన జిల్లా కలెక్టర్ పాలపట్ల గ్రామానికి చెందిన 20 మంది రైతులకు సంబంధించిన 60 ఎకరాలకు దారి సమస్య ఉందని తమకు న్యాయం చేయవలసిందిగా

-2లో

రేషన్... పరేషాన్

అస్తవ్యస్తంగా రేషన్ షాపులు నిర్వహణ

విశాలాంధ్ర -అట్లూరు: ప్రజా పంపిణీ వ్యవస్థ తీరు దయనీయంగా మారింది. రేషన్ షాప్ ల నిర్వహణలలో బినామీల పెత్తనం కొనసాగుతుంది. ఫలితంగా లబ్ధిదారులు అవస్థలు పడుతున్నారు. చాలా చౌక దుకాణాల పనితీరు సొమ్ము ఒకరిది సోకి ఒకరిది అన్న చందనంగా మారిందని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో బద్వేల్ రెవెన్యూ డివిజన్ వ్యాప్తంగా 9 మండలాల్లో 221 రేషన్ దుకాణాలు ఉన్నాయి. వీటిలో అధికారికంగా సుమారు50 షాపులు మిగతా 171 షాపులుబినామీలు పేరు మీద ఉన్నాయి. నేడు రేపు కొంతమంది డీలర్లను ఎంపిక చేయనున్నట్లు సమాచారం. మిగిలిన వారు తమకు ఇష్టమైతే రేషన్ షాపులు తెరవడం.. లేకుంటే వదిలేయడం చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో బినామీ డీలర్ల పై ప్రజలు ఫిర్యాదు చేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికుల ఆరోపిస్తున్నారు. ఏళ్ల తరబడి ఖాళీగా ఉన్న వాటిని భర్తీ చేయడంలో మాత్రం అధికారులు చిత్తశుద్ధి చూపట్లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రెవెన్యూ డివిజన్లో చాలా దుకాణాల్లో బినామీలదే పెత్తనం కొనసాగుతుందనే విమర్శలు వినిపిస్తున్నా యి. మిగిలిన వారు తమకు ఇష్టమైతే రేషన్ షాపులు తెరవడం.. లేకుంటే వదిలేయడం చేస్తున్నారనేవిమర్శలు వినిపిస్తున్నా యి. కొన్ని గ్రామాల్లో బినామీ డీలర్ల పై ప్రజలు ఫిర్యాదు చేస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఏళ్ల తరబడి ఖాళీలు ఉన్నా..

-2లో

భూ సమస్యలకు పరిష్కార వేదిక రెవెన్యూ సదస్సులు

ఆర్డీఓ శ్రీనువాసులు

విశాలాంధ్ర-గాలివీడు: భూ సమస్యలకు పరిష్కార వేదికలు రెవెన్యూ సదస్సులని ఆర్డీఓ శ్రీనువాసులు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని గోరాన్ చెరువు గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నా రు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహి స్తున్న ఈ సదస్సులను రైతులు సద్వినియోగం

-2లో

కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలకు వాటర్ ట్యాంక్ వితరణ

విశాలాంధ్ర -సుండుపల్లె: మండల కేంద్రంలోనికి సమీపంలోని భైరవగుట్ట దగ్గర మల్లు శివారెడ్డి చంద్రమ్మల నగర్ లో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థుల కోసం మానవత ఆధ్వర్యంలో మానవతా మండల చైర్మన్ మిన్నరెడ్డి గంగిరెడ్డి,బుధవారం పాఠశాల సిబ్బందికి అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు తాగునీటి ఇబ్బందులు ఉన్నాయని తెలపడంతో వెంటనే వారు స్పందించి 2000 లీటర్ల నీటి సామర్థ్యా న్ని కలిగి ఉన్న ట్యాంకును పాఠశాలకు అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారన్నారు,ఈ కార్యక్రమంలో ఎర్రపురెడ్డి ఆనందరెడ్డి మానవత మండల అధ్యక్షులు మహబూబ్ బాషా, చంగల్ రాయుడు,సిబ్బంది పాల్గొన్నారు.

రైతులందరూ ఈ- పంట నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర- రాయచోటి: జిల్లాలోని రైతులందరూ ఇ పంట నమోదు చేసుకోవాలని ప్రకృతి వ్యవసా యం ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ కుమార్ కోరారు. రాయచోటి పట్టణం పకృతి వ్యవసాయ కార్యాలయంలో ఈనెల 17నుంచి డిసెంబర్ 24 వరకు ఐదు రోజులు శిక్షణ తరగతు లను జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. జిల్లాలోని ప్రకృతి వ్యవసాయ చేస్తున్న రైతులు అందరూ తప్పకుండా ఇ పంటలో నమోదు చేసుకోవాలని, అలానే బీడు భూముల్లో ప్రకృతి వ్యవసాయ మోడల్ లను అవలం బించాలని అని సూచనలు ఇవ్వడం జరిగింది. జిల్లాలోని 30 మండల నుంచి 50 మంది కేడర్లను మొత్తం 8 బ్యాచెస్గా నిర్యాయించి ఫోర్త్ బ్యాచ్ను మంగళవారం ప్రారంభించారు. ప్రకృతి వ్యవసాయ పథక మేనేజర్ ప్రవీణ్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని కేడర్ వారికి ఇది ఒక్క చక్కని అవకాశం అని అందరూ బాగా ప్రకృతి వ్యవసాయంలో వున్న విజ్ఞానాని పొందాలని సూచించారు. ఇందులో ఏంటి యూనిట్ ఇన్చార్జి ఐసీఆర్పి, డిపిఎం ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు,వృద్ధులకు దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర- రామాపురం : పోరు మామిళ్లలోని చిత్తా శౌరి రెడ్డి మెమోరి యల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సహకారంతో రామాపురం మండలం లోని కస్తూరిబా బాలికల పాఠశాల, సెయింట్ మేరీస్ ప్రాథమికోన్నత పాఠశాల ఆర్.సి.యం.చర్చ్ విచారణ పరిధిలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన వృద్ధులు మరియు పాఠశాలల విద్యార్థులు 430 మందికి సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్. గీత, తోమాస్ రెడ్డి చిత్తా దంప తులు క్రిస్మస్, నూతన సంవత్సరాలను పురస్కరించుకొని ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. వీటిని సంస్థ ప్రతినిధులు ఎల్. ప్రసాదరెడ్డి విద్యార్థులకు, వృద్ధులకు అందజేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ మారుమూల గ్రామీణ ప్రాంతాల లోని విద్యార్థులు, నిరు పేద వృద్ధులు పండుగలు సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో వారికి ఈ దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్. చిన్నప్ప, రెవరెండ్ ఫాదర్ సురేష్ మరియు కస్తూరిబా గాంధీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ పుష్పలత హాజరయ్యారు. వీరు మాట్లాడు తూ దాతలు ప్రేమతో అందించే బహుమతులను సహృదయంతో స్వీకరించి వారికి కృతజ్ఞత కలిగి ఉండాలన్నారు. గ్రామాల నుంచి వచ్చిన విద్యార్థులు, వృద్ధులు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

.. పరిహారం పెంపునకు రైతులు వినతి

(మొదటి పేజీ తరువాయి) మొత్తాలను ఇవ్వడం ద్వారా తాము తీవ్ర నష్టాలను చవిచూడాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.దశాబ్దాలుగా భూమి తల్లిని నమ్ముకొని జీవిస్తున్న తమకు అన్యాయం జరగకుండా చూడాలని కర్షకులు జేసీ అతిథిసింగ్ను కోరారు. రైతుల మొరను సావధానంగా ఆలకించిన జేసీ అతిథిసింగ్ రైతుల అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదించి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. కాగా జేసీ వెంట ఈ కార్యక్రమంలో ఎర్రగుంట్ల, వీరపునాయునిపల్లె మండలాల తాహసీల్దార్లు శోభన్‌బాబు, లక్ష్మీదేవి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

చేపల వేటకు లైసెన్స్ తప్పనిసరి

విశాలాంధ్ర-కొండాపురం: గండికోట ప్రాజెక్టులో చేపల వేటకు లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి సోదరుడు మండల ఇంచార్జ్ శివనారాయణ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి నాగ ప్రసాద్, మత్స్యకార అధికారిణి మల్లీశ్వరి పేర్కొన్నారు. బుధవారం దత్తాపురం గ్రామంలో మత్స్యకారులకు మంజూరైన లైసెన్సులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేపల వేటకు వెళ్లే ప్రతి ఒక్కరు లైసెన్సును కలిగి ఉండాలని లేని ఎడల చట్టపరంగా చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. లైసెన్సులు కలిగి ఉండడం వల్ల ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు వర్తిస్తాయని, వేట సమయంలో ప్రమాదం సంభవించి మరణం చెందిన వారి కుటుంబాలకు ప్రమాద భీమా వర్తిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గండ్లూరు నాగేశ్వర రెడ్డి, తాళ్ల ప్రొద్దుటూరు రామాంజ నేయులు రెడ్డి, ముచ్చుమర్రి రామ సుబ్బారెడ్డి, దత్తాపురం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మేనేజింగ్ స్కిల్స్‌ను అలవర్చుకోవాలి

విశాలాంధ్ర- కడప, కార్పొరేషన్: ప్రస్తుతం మార్కెట్ కావాల్సిన మేనేజింగ్ స్కిల్స్ కాలేజీ నుండి అలవర్చుకోవాలని ప్రము ఖ కార్పొరేట్ సంస్థ స్పీకర్ ఎం. దిలీప్ అన్నారు బుధవా రం కెరియర్ డెవలప్మెంట్ -కార్పొరేట్ లైఫ్ స్టైల్కడప నగరం లోని కందుల స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ అండ్ ప్లేస్మెంట్ డిపార్ట్ మెంట్ “ కార్పొరేట్ క్యాంపస్ కెరియర్ గ్రోత్ , ఇంటర్న్షిప్ మరియు లీడర్షిప్ క్వాలిటీస్, “ అనే టాపిక్ మీద ఎంబీఏ విద్యార్థులకు ప్రముఖ కార్పొరేట్ సంస్థ స్పీకర్ ఎం. దిలీప్ తో సెమినార్ నిర్వహించడం జరిగింది. కాలేజ్ మరియు కార్పొరేట్మధ్య వ్యత్యాసం” అనే పదం – ఇది రెండు భిన్న ప్రపంచాల ఉన్న అంతరాన్ని సూచిస్తుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ ట్రైనింగ్ అండ్ ప్లేసిమెంట్ ఇంచార్జ్ రాయపాటి నాగరాజు మాట్లాడుతూ ప్రస్తుత మార్కెట్ కావాల్సిన మేనేజింగ్ స్కిల్స్, కాలేజ్ నుంచి కార్పొరేట్ ప్రపంచంలోకి మారడం ఒక సవాల్. అయితే సరైన మార్గదర్శకత్వం ఉంటే సులభం” అని తెలిపారు . ఈ కార్యక్రమంలో కె యస్ ఆర్ ఎం మేనేజ్మెంట్ స్టడీస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నాగమణి గారు, కె ఎల్ ఎం ప్రిన్సిపాల్ డాక్టర్ రత్నమ్మ మరియు ఎంబీఏ విభాగాధిపతి రమణ శ్రీ సిద్దిక్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

రేషన్.. పరేషాన్

(మొదటి పేజీ తరువాయి) వాటిని భర్తీ చేయ దంలో మాత్రం అధికారులు చిత్తశుద్ధి చూపట్లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రేషన్ దుకాణం నిర్వహణపై అధికారులు దృష్టి పెట్టాలని కోరుతున్నారు.

అధికారుల నిర్లక్ష్యంతో అవస్థలు: గ్రామీణ ప్రాంతాల్లో రేషన్ దుకాణాల నిర్వహణ కాస్త మెరుగ్గాఉన్నప్పటికీ మారుమూల పల్లెల్లోనే సమస్యలు అధికంగా ఉంటున్నాయి. బినామీలు ఇష్టాను రాజ్యంగా దుకాణాలు నిర్వహిస్తుండడంతో లబ్ధిదారు లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా పట్టణాల్లో అధికంగా కార్డులు కలిగి ఉన్న దుకాణాలు చాలా ఉన్నాయి. వాటిని విభజించి ఆ ప్రాంతంలో మరో దుకాణాన్ని ఏర్పాటు చేయాల్సి ఉంది. కానీ అధికారులు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇదే అదునుగా డీలర్లు అక్రమాలకు పాల్పడుతున్నారు. వినియోగదారులను ఎక్కువ రోజులు తిప్పించుకుంటూ విసుగు తెప్పిస్తున్నారని, మరి కొంతమంది డీలర్లు అవసరం లేని సరుకులు విని యోగదారులకు అంటగట్టి సొమ్ము చేసుకుంటున్నా రని లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు. ఇదేమని అడిగితే దుర్భాషలాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పట్టించుకోని అధికారులు: పలువురు డీలరుల రేషన్ దుకాణాలను సరిగా నిర్వహించకపోవడం, బినామీలు ఇష్టానుసారంగా వ్యవహరించడంతో నానా అవస్థలు పడుతున్నామని రెగ్యులర్ దుకాణాలతో పాటు ఇంచార్జ్ షాపుల పరిధిలోని లబ్ధిదారులు వాపోతున్నారు. సమయానికి రేషన్ సరుకులు అందట్లేదని చెబుతున్నారు. ఈ విషయం ఎవరికీ తెలపాలో తెలియట్లేదు అని అంటున్నారు. ఇప్పటికైనా... రేషన్ దుకాణాల్లో జిల్లా కలెక్టర్, జిల్లా పౌరసరఫరాల అధికారి, తాసిల్దార్... ఫోన్ నెంబర్లను రాయించి పెడితే అక్రమాలకు పాల్పడిన డీలర్లపై వెంటనే ఫిర్యాదు చేసే అవకాశం ఉంటుందని అంటున్నారు.

స్మశాన భూములను రికార్డులో పొందుపరచాలి: సీపీఐ

విశాలాంధ్ర- పోరుమామిళ్ల రూరల్ : ప్రతి గ్రామంలోని స్మశాన స్థలాన్ని రికార్డులో చేర్చి స్మశాన భూములకు దారి కేటా యించాలని సీపీఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, పట్టణ సహాయ కార్యదర్శి కేశవ, చెన్నయ్యలు రెవెన్యూ అధికారులకు ఆర్‌ఐ సుధాకర్ రెడ్డికి వినతి పత్రాలను ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లా డుతూ పోరుమామిళ్ల మండలంలోని ప్రతి గ్రామంలో స్మశాన భూములలో సమాధులు కట్టినప్పుడు అక్కడ రికార్డులో మాత్రం ఉండవు వేరే పేర్ల పైన ఆన్లైన్ ఉంటాయి లేదంటే రికార్డులో ఉండవు ఈ విధంగా ప్రజలు నా అవస్థలు పడుతున్నారు అందులో భాగంగా నర్సింగ్ పల్లె, గానుగ పెంట, కవలకుంట్ల, బూరగమానపల్లె, అక్కల్ రెడ్డి పల్లె, రామాయపల్లి, ఎస్టి కాలనీతో పాటు ప్రతి గ్రామంలో స్మశాన భూములు రికార్డులలో లేకపోవడం వలన చనిపోయి నప్పుడల్లా సమస్య వస్తు ఉన్నాయి అందువలన అధికారులు రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు ప్రతిష్టాత్మ కంగా రెవెన్యూ సదస్సులో ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగింది. అందు లో భాగంగా రెవెన్యూ అధికారులు గ్రామాలు సందర్శించి శాశ్వత పరిష్కారం స్మశాన స్థలాలను సర్వే చేసి సబ్ డివిజన్ చేసి రికార్డులో పొందు పరచాలి సిపిఐ మండల సమితిగా డిమాండ్ చేయ డం జరిగింది. అలాగే పోరుమామిళ్ల, రంగసముద్రం పంచాయతీ లోని లక్ష పైబడి జనాభా కలిగి ఉన్న ప్రతిరోజు సమస్య రాకుండా రంగసముద్రం చెరువు పోరంపోకు స్థలం లేక పోరుమామిళ్ల కొండ పోరా భూములలో 10 ఎకరాలు భూమిని స్మశాన స్థలానికి కేటాయించి చాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల సమితిగా అధికారులకు నాయకులకు విజ్ఞప్తి మనవి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఐ, నాయకులు వీరయ్య, రవీంద్ర, శ్రీనివాసులు, ఓబులేసు, భాష, రంగాచారి, యోహాన్, రాయప్ప, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

..రెవెన్యూ సదస్సుల లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)కలెక్టర్ కి విన్నవించగా దారికి అవసరమైన భూమిని చట్టబద్ధంగా భూసేకరణ చేసేందుకు నివేదికను వెంటనే సమర్పించాలని తాహసిల్దార్ ను ఆదేశించారు.

దారికి అడ్డంగా అక్రమంగా నిర్మించిన గేటును వెంటనే తొలగించాలి: పారపట్ల గ్రామానికి చెందిన కొంతమంది రైతుల వ్యవసాయ భూములకు వెళ్లే దారికి అడ్డంగా అక్రమంగా నిర్మించిన గేటును జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి, వెంటనే తొలగిం చాలని తాహా సిల్దారును మరియు పోలీస్ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశిం చారు. పారపట్ల గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సు కార్యక్రమం పూర్తయిన తర్వాత రాయచోటికి వచ్చే దారిలో అక్రమంగా నిల్వచేసిన ఇసుకను జిల్లా కలెక్టర్ గుర్తించా రు. ఇసుకను అక్రమంగా తరలించిన వారిపై కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సదస్సులో మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘా స్వరూప్, కలిగిరి మండల తాహసిల్దార్ మహేశ్వరి, మండల ప్రత్యేక అధికారి జయప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

.. రెవిన్యూ సదస్సులు

(మొదటి పేజీ తరువాయి) చేసుకోవాల న్నారు. భూ వివాదా లు, సరిహద్దు, మ్యుటే షన్, ఆక్రమణలు, తదితర సమస్యలను పరిష్కరించ నున్నట్లు తెలిపారు. రైతులు పూర్తిస్థాయి భూ రికార్డులతో ఫిర్యాదు చేసి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రఘురాం, తాసీల్దార్ భాగ్యలత, డిటీ శ్రీధర్, ఆర్.ఐ బాలాజీ పాల్గొన్నారు.

రేకుల షెడ్లను తొలగించండి: పట్టణంలోని గేటు నాలుగురోడ్ల కూడలి ఆర్ అండ్ బీ స్థలంలో అక్రమంగా ఏర్పాటు చేసిన రేకుల షెడ్లను వెంటనే తొలగించాలని రెవెన్యూ సిబ్బందిని ఆర్డీవో శ్రీనివాసులు ఆదేశించా రు. బుధవారం రెవెన్యూ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన ప్రభుత్వ స్థలంలో ఆక్రమణలపై ఆరాతీయగా ఆక్రమణ దారులకు గతంలో 7 నోటీస్ అందించి 15 రోజుల గడువు ఇచ్చామని వారు స్పందించక పోవడంతో తదుపరి 6 నోటీస్ అందించామ న్నారు. పోలీసుల సహకారంతో జేసీబీ యంత్రాలతో బుధవారం ఆక్రమణ లను తొలగించనున్నట్లు డిప్యూటీ తాసీల్దార్ శ్రీధర్ ఆయన దృష్టికి తెచ్చారు. అంతేగాక గ్రామస్థు ల ఫిర్యాదు మేరకు గాంధీ విగ్రహం చుట్టూ వున్న చికెన్ సెంటర్లను,రేకుల షెడ్లను కూడా తొలగించనిన్నట్లు స్పష్టం చేశారు.

మహిళ అదృశ్యంపై ఫిర్యాదు

విశాలాంధ్ర- గాలివీడు: పట్టణం లోని పెద్దూ రులో నివాసముంటున్న గుండ్లూరి రత్నమ్మ కనిపించడం లేదం టూ భర్త ఆంజనే యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈనెల 16 వతేదీ సోమవారం కనిపించ కుండా పోయిన ఆమె మతిస్థిమితం సరిగా లేని కారణంగా ఇలా వెళ్లిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.చుట్టుప్రక్కల గ్రామాల్లో ఎక్కడైనా ఆమె ఆచూకీ తెలిస్తే పోలీస్ స్టేషన్లో గానీ సెల్: 7569690966 చారవాణి ద్వారా సమాచారం అందించాలని వారు కోరారు.

పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి

డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణాలు వేగవంతం: ఎమ్మెల్యే షాజహాన్ బాషా

విశాలాంధ్ర-మదనపల్లె : మదనపల్లె పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. బుధవారం పట్టణంలో పి అండ్ టి కాలనీ మరియు సొసైటీ కాలనీలో సిమెంట్ రోడ్లు, మురికినీటి కాలువల నిర్మాణానికి మునిసిపల్ ఛైర్ పర్సన్ మనుజా రెడ్డితో కలసి ఎమ్మెల్యే షాజహాన్ బాషా భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో ప్రజల రాకపోకలకు రోడ్లు సౌకర్య వంతంగా ఉండాలన్న ఆశయంతో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి మొదటి ప్రాధాన్యతనిస్తున్నట్లు పేర్కొన్నారు. మదనపల్లి పట్టణంతో పాటు శివారు ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల్లోనూ రోడ్ల నిర్మాణం పెద్దఎత్తున చేపట్టామని గుర్తు చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తూనే మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటిని పరిష్కరించడం కోసం టోల్ ఫ్రీ నెంబరును ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా పట్టణంలో పారిశుద్ధ్య విభాగాన్ని మరింత సమర్థవంతంగా తీర్చిదిద్ది ప్రజారోగ్యాన్ని కాపాడే విధంగా కృషి చేస్తున్నామన్నారు. అనంతరం మున్సిపల్ ఛైర్ పర్సన్ మనుజా రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి సహకరిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా సొసైటీ కాలనీ, పి అండ్ టి కాలనీల్లో రోడ్లు, మురికినీటి కాలువల నిర్మాణానికి భూమిపూజ చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అలాగే అన్ని వార్డులలోను అభివృద్ధి పనులను ఎమ్మెల్యే సహకారంతో పూర్తి చేయడానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ ప్రమీల, నాయకులు రాధమ్మ, పులి మహాలక్ష్మి, బెల్లె రెడ్డి ప్రసాద్, నాగార్జున బాబు, సందీప్, రాటకొండ శ్రీనివాసులు నాయుడు, సంగం శ్రీనివాసులు, బీదం గురునాథ్ యాదవ్, జెసిబి వేణు, మంజునాథ్,బవిజయమ్మ, స్థానిక వార్డు ప్రజలు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ చట్ట రీత్యా నేరం: డిఐఓ డాక్టర్ ఉషశ్రీ

విశాలాంధ్ర-పీలేరు: లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం,అనే ఆడబిడ్డ రక్షణ అమలుకు అందరం భాద్యత వహిద్దామని పీలేరు పట్టణ ప్రయివేటు, ప్రభుత్వ ఆసుపత్రుల స్కాన్ సెంటర్ల ప్రత్యేక జిల్లా పర్యవేక్షకులు డా: ఉషశ్రీ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖధికారి కొండయ్య ఆదేశాలు మేరకు . ఉషశ్రీ పీలేరు పట్టణంలోని పలు స్కాన్ సెంటర్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి సంభదిత రికార్డ్స్ రిపోర్ట్స్ పరిశీలించడమైనది. ఈ సందర్బంగా ఉషశ్రీ సూచనలిస్తూ, ప్రతి స్కాన్ సెంటర్ తప్పనిసరిగా జిల్లాలో అధికారిక రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రికార్డ్స్ రిపోర్ట్స్ సక్రమంగా నిర్వహిస్తూ,రిపోర్ట్స్ సకాలంలో జిల్లా కార్యాలయాలకు పంపాలి, నివేదిత స్కాన్ సెంటర్స్ నియమ నిబంధనలు పాటించాలని,లేనిచో క్రమశిక్షణ చర్యలతో పాటు, జరిమానా శిక్షలు కలెక్టర్ ఆదేశాలు మేరకు విధించబడునని డాక్టర్ ఉషశ్రీ స్కానింగ్ నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమం లో హెల్త్ ఎడ్యుకేటర్స్ ఉషారాణి, పాల్గొన్నారు.

బోరు మోటార్‌ను ప్రారంభించిన కమిషనర్

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : రాయచోటి మున్సిపాలిటీ పరిధిలో ఎగువ అబ్బవరం హరిజన వాడలో మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి చేతులమీదుగా సోమవారం నాడు త్రాగునీటి బోరు డ్రిల్లింగ్ చేపట్టారు.రెండు ఇంచీలకు పైగా నీళ్లు పడ్డాయి.మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి ఆదేసాల మేరకు బుధవారం సదరు బోరు కు మోటార్ ను ఏర్పాటు చేసి నీళ్లను వదిలి మున్సిపల్ కమీషనర్ వాసు,అర్చన విద్యాసంస్థల కరెస్పాండెంట్ మదన మోహన్ రెడ్డి లు ప్రారబించారు.24 గంటల్లోనే బోరు ప్రారంభించి ,మోటార్ ను కూడా ఏర్పాటు చేసి,త్రాగునీటిని అందివ్వడం హర్షణీయమంటూ ఆ ప్రాంత ప్రజలు మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డికి,అర్చన విద్యాసంస్థల కరెస్పాండెంట్ మదన మోహన్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ సుధాకర్ నాయక్,ఏఈ మునీంద్ర, కిరీటి, వర్క్ ఇన్స్పెక్టర్ సుదర్శన్,మాజీ కౌన్సిలర్ రామయ్య, పెద్దిరెడ్డి, రామకృష్ణ ,రాజేంద్ర,రమణ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం సాధికారత సుస్థిరాభివృద్ధి పై శిక్షణా తరగతులు

విశాలాంధ్ర -కలికిరి: స్థానిక మండల కేంద్రంలో బుధవారం మండల ఎడ్యుకేషనల్ కార్యాలయం దగ్గర ఎంపీడీవో భానుమూర్తి రావు, ఎంఈఓ కరీముల్లా, ఎం సి ఓ శంకర్ ,ల ఆధ్వర్యంలో సామాజిక న్యాయం సుస్థిరాభివృద్ధి పై రెండవ రోజు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల సుపరిపాలన, మహిళాభివృద్ధి, ఆరోగ్యసమృద్ధి పలు అభివృద్ధి కార్యక్రమాలు వాటి లక్షాలపై శిక్షణ తరగతులను నిర్వహించినట్లు వారు తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో ఈఓఆర్డి మహమ్మద్ రియాజ్, మహిళా పోలీసులు, డిజిటల్ అసిస్టెంట్లు, వెటర్నరీ అసిస్టెంట్ లు,సర్వేయర్లు, పాల్గొన్నారు.

నా భూమిని కబ్జా చేశారు.. న్యాయం చేయండి

తహశీల్దార్‌కు ఓ రైతు వినతి

విశాలాంధ్ర-పులివెందుల: నా భూమిని కబ్జా చేశారని తమకు న్యాయం చేయాలని కోరుతూ ఓ రైతు తహశీల్దార్ నజీర్‌కు విన్నవించారు. ఆ మేరకు పులివెందుల పట్టణంలోని అహోబిలా పురం జిల్లా పరిషత్ హై స్కూల్‌లో బుధవారం జరిగిన రెవెన్యూ సదస్సులో తహశీల్దార్‌కు తొండూరు మండలానికి చెందిన తాళ్లపల్లె ఉదయభాస్కర్‌రెడ్డి తన గోడు వినిపించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఉన్న 459/1లో 19 సెంట్లు 459/2లో 62 సెంట్లు రామాంజనేయరెడ్డి ,శ్రీనివాసులు, రఘునాథ్ రెడ్డి ,మాధవరెడ్డి, ఆలీ భాషలు దౌర్జన్యంగా తమ భూమిని ఆక్రమించుకున్నారన్నారు. ఈ భూమి మా తండ్రి తాళ్లపల్లె గంగిరెడ్డి పిత్రాజితమన్నారు. తన తండ్రి నుంచి ఆ భూమి మాకు సంక్రమించిందని నా పేరు మీద ఉన్న భూమిని వారు గత ఆరు సంవత్సరాల నుండి దౌర్జన్యంగా ఆక్రమించి ఫ్యాట్లు వేసుకున్నారన్నారు. నాపై దయవుంచి నా భూమిని నాకు ఇప్పించాలని, ఇదే మీ అన్యాయం అని అడుగుతే నా పైన దౌర్జన్యానికి దిగుతున్నారన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న ఒక పార్టీకి చెందిన వారి అండదండలతో ఇదంతా చేస్తున్నారని ఆరోపించారు. ఈ ప్రభుత్వం తలపెట్టిన మీ భూమి మీ హక్కు రెవెన్యూ సదస్సు సామాన్య ప్రజానీకానికి ఈ సదస్సులో పాల్గొన్న తహసిల్దార్ నజీర్, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డితో మా గోడును విన్నవించుకున్నానని విలేకరులతో ఉదయభాస్కర్ రెడ్డి తెలిపారు . ఎవరైనా భూమిని కబ్జా చేస్తే తమ దృష్టికి తేవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెవెన్యూ సదస్సుల ద్వారా తెలపాలని పిలుపునిచ్చారన్నారు. తమకు నమ్మకంతో ఈ సదస్సు ద్వారానే మాకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నట్లు రైతు ఉదయభాస్కర్‌రెడ్డి తెలిపారు.

రెండు కోట్లతో సిసి రోడ్డు పనులు

విశాలాంధ్ర - మైదుకూరు : చాపాడు మండలంలోని పలు గ్రామాల్లో సుమారు 2 కోట్ల రూపాయల సిసి రోడ్లు మైదుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఉపాధి హామీ పథకం క్రింద మంజూరు చేయించడం జరిగింది.సదరు పనుల పర్యవేక్షణకై ఇవాళ,కడప పంచాయతీ రాజ్ ఎస్సీ శ్రీనివాసులురెడ్డి,మైదుకూరు డీఈ మధుసూదన్,ఎండిఓ వీర కిషోర్,చాపాడు మండల ఇంచార్జి ఏఈ కేశవ సాయి వర్మ,మండలంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, మండల టిడిపి అధ్యక్షుడు అన్నవరం సుధాకర్ రెడ్డి,మరియు కాంట్రాక్టర్లతో చాపాడు గ్రామ సచివాలయంలో సమావేశం నిర్వహిచారు.సదరు సమావేశంలో సి సి రోడ్ల పురోగతిని,అలాగే ఇప్పటివరకు మొదలెట్టని పనుల గురించి వాకబు చేసి,యుద్ధప్రతిపధికన పనుల్ని ముగించాలని హితవు పలికారు.అలాగే పూర్తి అయిన పనుల బిల్లులు వెంటనే పంపాలని అధికారుల్ని ఆదేశించారు.ప్రస్తుతం జరిగిన,జరుగుతున్న పనులవద్దకెళ్లి పర్యవేక్షించారు. ఈ సమావేశంలో పీఆర్ డీఈ,ఎండిఓ, ఏఈ,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,మండల టిడిపి అధ్యక్షుడు అన్నవరం సుధాకర్ రెడ్డి,వైట్ సుబ్బారెడ్డి,హర్షవర్ధన్ రెడ్డి,మునిశేఖర్ రెడ్డి,చియ్యపాడు పెద్ద శివ,కుచ్చుపాప ఈశ్వరయ్య,తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఆశీస్సులు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని శ్రీరంగ నాథస్వామి ఆలయంలో బుధవారం కాంగ్రెస్‌పార్టీ నాయకుడు వెంగళరెడ్డి కుమారుడి వివాహం జరిగింది. ఈ వివాహానికి పులివెందుల ప్రాంత కాంగ్రెస్‌పార్టీ ముఖ్య నాయకులు వేలూరు శ్రీనివాసరెడ్డి, కేతిరెడ్డి తిరుపాల్‌రెడ్డి, శివలు హాజరై వధూవరులను దీవించారు. పదికాలల పాటు చల్లగా ఉండాలని వారు నూతన జంటను దీవించారు.

జాతీయ రహదారికి మరమతులు చేపట్టిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: నియోజకవర్గ కేంద్రంలో దెబ్బతిన్న 716 నెంబర్ గల కడప రేణిగుంట జాతీయ రహదారి శివాలయం సమీపంలో, పోలీస్ స్టేషన్ సమీపంలో లవ సినీమా థియేటర్ ఎదురుగా ఉర్దూ స్కూల్ దగ్గర రోడ్డు దెబ్బతిన్న చోట బుధవారం ఉదయం తెలుగుదేశంపార్టీ నాయకులు నార్జాల హేమరాజ్, బత్తిన ఆనంద్ యాదవ్, పోతురాజు నవీన్,లాల్ భాష, మారెళ్ల రామకృష్ణ తదితరులు మేజర్ గ్రామ పంచాయితీ నిధులతో సిమెంట్ రోడ్డు పనులు చేపట్టారు.వాహనదారులు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా యుద్ధ ప్రాతిపదికన రోడ్డు పనులు చేపట్టారు.రవాణాకు అసౌకర్యం కలుగకుండా రోడ్డు పనులు చేపట్టారు.వర్షాన్ని కూడ లెక్క చేయకుండా రోడ్డు

పనులు ప్రారంభించారు. రోడ్డు పనులకు ఏలాంటి ఆటంకాలు కలగకుండా స్థానికులు కూడా సహకరించాలని నాయకులు కోరారు.రోడ్డు పనులు చేపట్టడం వలన వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మిట్స్ విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేత

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపం లో గల మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ విద్యార్థులు ప్రపంచ స్థాయిలో ఇంటర్షిప్ లో భాగంగా తైవాన్ దేశానికి వెళ్లి ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌లోని కొత్త నైపుణ్యాలు మరియు టెక్నిక్‌లను నేర్చుకోనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. విజయవంతంగా పూర్తి చేసిన 10 మంది ఇంటర్షిప్ విద్యార్థులు కు కళాశాల లో ప్రశంస పత్రాలను అందజేసినట్లు ఆయన అన్నారు. రీసెర్చ్ ఇంటర్న్‌షిప్ కోసం తైవాన్‌లోని ఆసియా యూనివర్సిటీకి వెళ్లిన బి.టెక్ నాలగవ సంవత్సరము చదువుతున్న సాయి మౌనిష్ - కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ , దాదాపీర్ -కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ, రిషిత - కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ప్రణీత - కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, సాయి స్ఫూర్తి- కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, అమేయ శ్రీ-కంప్యూటర్ సైన్స్ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్, ధనుష్ రెడ్డి - కంప్యూటర్ సైన్స్ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్, అలీ సయ్యద్ - కంప్యూటర్ సైన్స్ డేటా సైన్స్, ఇందు ఈశ్వర్ శివాని - కంప్యూటర్ సైన్స్ డేటా సైన్స్ మరియు పూజిత - కంప్యూటర్ సైన్స్ డేటా సైన్స్ లు విజయవంతంగా పూర్తి చేసినట్లు వారికి ఆసియ యూనివర్సిటీ వారు సర్టిఫికెట్స్ ను అందజేసారు. అంతర్జాతీయ ఇంటర్న్షిప్ పూర్తి చేసిన ఈ విద్యార్థులను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, ఇంటర్నేషనల్ రిలేషన్స్ డీన్ డాక్టర్ శ్రీమంత బసు మరియు ఇంటర్నేషనల్ రిలేషన్స్ మేనేజర్ యూ. విజయ లక్ష్మి అధ్యాపకులు అభినందనలు తెలియజేసారు.

సీఎం రిలీఫ్‌ఫండ్‌తో పేదల ప్రాణాలు కాపాడుతున్నాం

: ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: సీఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా ఎంతో మంది పేదల ప్రాణాలను కాపాడుతున్నామని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ గోపాల్‌రెడ్డి స్పష్టంచేశారు. పులివెందుల నియోజక వర్గంలో పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బుధవారం పులివెందుల పట్టణంలోని ఆయన స్వగృహంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు.ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అంది స్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్య రంగాలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. పట్టణ పరిధిలోని గంత బజార్ కి చెందిన సయ్యద్ షఫీక్ రూ20వేలు, పెద్ద కొండప్ప కాలనీకు చెందిన సలేమూల హుస్సేన్‌బికి రూ. 59,683లు, పాములూరు గ్రామానికి చెందిన నాగూరు రామకృష్ణారెడ్డికి రూ. 45వేలు, బూచుపల్లి గ్రామానికి చెందిన నంద్యాల రవీంద్రనాథ్ రెడ్డికి రూ. కు 59,200లు చొప్పున ఆర్థిక సహాయం మంజూరు కాగా లబ్ధిదారులకు రామగోపాల్ రెడ్డి చెక్కులను అందజేశారు.

విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర - రామాపురం : ఈనెల 27 28 తేదీలలో రాయచోటి సందీప్ హై స్కూల్ నందు నిర్వహించే కలామ్స్ విజన్ 2024 సైంటిఫికల్ ప్రాజెక్టు ఎక్స్ పో విద్యార్థులు సద్వినియోగం చేసుకోవా లని జిల్లా ఉప విద్యాశాఖ అధికారి శివ ప్రకాష్ అన్నారు. మండలంలోని ఆదర్శ పాఠశాలలో బుధవారం కలామ్స్ విజన్ సైంటిఫికల్ కరపత్రాలను విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనలు పెంపొంది చుకోవడానికి సైంటిఫికల్ ప్రాజెక్ట్ ఎక్స్ ప్రో ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు ప్రోగ్రాం డైరెక్టర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు కార్పొరేట్ గవర్నమెంట్ పాఠశాలల విద్యార్థులందరూ తమ ప్రాజెక్టులను ప్రద ర్శించి చూపుతారని ప్రాజెక్టు రూపొందించిన ప్రతి విద్యార్థికి ప్రశంస పత్రం జ్ఞాపకాలు అందజేయడం జరుగుతుందన్నారు విద్యార్థులు రిజిస్ట్రేషన్ కోసం 6281453550, 9391932752 నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించ వచ్చున్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రామకృష్ణుడు పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామలాదేవి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - బద్వేలు : గోపవరం మండలం సోమశిల ముంపు ప్రాంత నిరుద్యోగుల నుండి ఉద్యోగాలు ఇప్పిస్తామని రామస్వామి తమను మోసం చేశారని బుధవారం బద్వేల్ పట్టణంలోని కరెంట్ ఆఫీస్ సెంటర్ నుండి బాధితులు ఆందోళన చేస్తూ బ్రోకర్ రామస్వామి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ నిరుద్యోగులంతా ర్యాలీగా వెళ్లిరామస్వామి ఇంటిముందు బైఠాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముంపు ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగాల ఇప్పిస్తామని సుమారు600 మంది నిరుద్యోగుల దగ్గర భారీగా డబ్బులు వసూలు చేసి మోసం చేసిన రామస్వామి పై ప్రభుత్వ అధికారులు విచారణ చేసి తమ డబ్బులు వెనక్కిపించి చట్టపరమైనచర్యలు తీసుకోవాలని కోరారు.

ముద్దనూరు-రేణిగుంట మార్గంలో

జాతీయ రహదారి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరికి ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి వినతి

విశాలాంధ్ర-పులివెందుల: వైఎస్సార్ కడప జిల్లా ముద్దనూరు నుంచి తిరుపతి జిల్లా రేణిగుంట మార్గంలో జాతీయ రహదారి 716 ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్‌గడ్కరిని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి కోరారు. ఆ మేరకు ఆయన ఢిల్లీలో బుధవారం నితిన్ గద్కరిని కలుసుకుని జాతీయ రహదారుల ఏర్పాటు విషయమై చర్చించారు. జాతీయ రహదారి ఏర్పాటు గురించి అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అత్యంత ముఖ్యమైన జాతీయ రహదారులలో రేణి గుంట-ముద్దనూరు ఒకటి అన్నారు. ఈ రోడ్డు ఆంధ్రప్రదేశ్‌లోని కోడూరు, రాజంపేట, కడప, కమలాపురం, యర్రగుంట్ల, చిలమ కూరు మరియు ముద్దనూరు మొదలైన ముఖ్యమైన పారిశ్రామిక, వాణిజ్య పట్టణాల గుండా వెళుతుందని ఇంకా, అనేక సంఖ్యలో కడప స్లాబ్ పరిశ్రమలు, భారతి, జువారీ వంటి ముఖ్యమైన సిమెంట్ పరిశ్రమలు అలాగే ముఖ్యమైన థర్మల్ పవర్ ప్లాంట్, రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్ చుట్టుపక్కల ఉన్నాయన్నారు. వార్షిక ప్రణాళిక 2024-25 ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్‌హెచ్ 716 కడప మరియు ముద్దనూరు మధ్య ఇప్పటికే ఉన్న 2 లేన్ల రోడ్డు ను నాలుగు లేన్ల రహదారిగా మార్చడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. మైదుకూరు మరియు పోరుమామిళ్ల మీదుగా వెళ్లే జాతీయ రహదారి నెం.167 విస్తరణ కు సంబంధించి మునుపు ఈ హైవే ని వనిపెంట గ్రామం మధ్యలో నుండి వెళ్లేలా ప్రతిపాదించడం జరిగిందన్నారు. ఎందుకనగా ఈ రోడ్డుకు ఇరువైపులా ప్రభుత్వ భూములు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా చిన్న చిన్న దుకాణాలు ఎక్కువగా ఉన్నాయని కాని పైన ప్రతిపాదనలు పక్కన పెట్టి పై రహదారిని బైపాస్ రోడ్డు నుండి నిర్మిస్తున్నారని తెలిపారు. ఈ బైపాస్ నిర్మాణం వల్ల తమ వ్యాపారం బాగా దెబ్బతింటుందని, వారి దుకాణాలు మూతపడుతాయని వారు భయపడుతున్నట్లు అవినాష్‌రెడ్డి వెల్లడించారు. ఈ రోడ్డు విస్తరణ కోసం వనిపెంట గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా సరిపడా భూమి ఉందన్నారు. ఇంకా చాలా మంది గ్రామస్తులు గ్రామంలో హైవే ప్రయోజనం కోసం తమ భూమిని విడిచిపెట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.అంతేగాక, గ్రామం వెలుపల హైవే నిర్మిస్తే, గ్రామస్థుల అనేక వ్యవసాయ భూములు సేకరించవలసి ఉంటుందని అది ప్రభుత్వానికి కూడా ఆర్థిక భారమవుతుందన్నారు. కావున వనిపెంట గ్రామస్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని గ్రామ స్తులకు ఎంతో ఊరట కలిగించే ప్రతిపాదిత హైవే విస్తరణను వనిపెంట గ్రామం ద్వారానే నిర్మించాలని కోరారు. ఈ విషయంతో పాటు జాతీయ రహదారులకు సంబంధించిన అనేక విషయాలను 2021 డిసెంబరు 13వ తేదీ అలాగే 2022 ఆగస్టు ఒకటో తేదీ, అలాగే అదే ఏడాది ఫిబ్రవరి 7వ తేదిన కేంద్ర మంత్రికి వివరించినట్లు తెలిపారు.

ప్రజలకు అసౌకర్యం కలగకుండా

అధికారులు పనిచేయాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :నగర పరిధిలో ఎక్కడ ఏ సమస్య వచ్చినా తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని కమిషనర్ ఎన్ మనోజ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం మార్నింగ్ విసిట్లో భాగంగా రెడ్డి కాలనీ ఓల్డ్ మున్సిపల్ ఆఫీస్ మరియు బుగ్గ కాలనీ నందు ఇంజనీరింగ్ అధికారులు టౌన్ ప్లానింగ్ విభాగా అధికారులతో కలిసి పరిశీలించారు. రెడ్డి కాలనీ శ్రీ నిలయం అపార్ట్మెంట్, సిఆర్ఎస్ రెసిడెన్సి వారు మోర్టిగేజ్ కోసంఅప్లై చేయడంతో ఆ ప్రాంతపు టిపిబివో, డబ్ల్యూ ఆర్ఎస్ అధికారులతో పాటు పరిశీలన చేయడం జరిగిందన్నారు.ఆ ప్రాంతంలో ఉన్న పార్ట్ హెూల్స్ ను వెంటనే క్లియర్ చేయాలని ఇంజనీరింగ్ విభాగానికి ఆదేశాలు ఇచ్చారు. సిఅండ్‌డి వ్యర్థాలను వేసిన వారిపై జరిమానా విధించేందుకు, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓల్డ్ మున్సిపల్ ఆఫీస్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో పరిశీలన చేస్తూ, అక్కడ నీటి ట్యాంక్ పాడవుతుండటం వల్ల, కొత్తగా నిర్మించిన ట్యాంక్ నుండి కడప నగర ప్రజలకు నీటి సరఫరా సజావుగా కొనసాగించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి రోజు నీటి సరఫరాను నిరోధించకుండా కొనసాగించేందుకు, ఇంజనీరింగ్ విభాగం ప్రణాళికలను సిద్ధం చేయాలని సూచించారు.ఎస్ ఈ చెన్నకేశవరెడ్డి కి, తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. బుగ్గ కాలనీ కొత్తగా ఏర్పాటు చేసిన గిఫ్ట్ డి.డి. నిర్మాణ పనులు, అనుమతులు లేకుండా చేపట్టిన గృహాన్ని తక్షణమే తొలగించడానికి చర్యలు తీసుకోవాలని, డిప్యూటీ సిటీ ప్లానర్ కు ఆదేశాలు ఇచ్చారు. ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించిన అప్రూవల్స్ ను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ధనలక్ష్మి కి సమర్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్లాన్ అప్రూవల్స్ అన్ని నామ్స్ సరైన రీతిలో ఉండేలా, అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ ఇంజనీర్ చెన్నకేశవరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ ధనలక్ష్మి, నారాయణస్వామి, చంద్రశేఖర్, డిప్యూటీ సిటీ ప్లానర్ రమణ, ఇంజనీరింగ్ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

నేడు డీహెచ్‌పీఎస్ జిల్లా కౌన్సిల్

సమావేశాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కడప రూరల్ : డిసెంబర్ 19న గురువారం కడపలో జరగబోయే జిల్లా జనరల్ బాడీ సమావేశాన్ని జిల్లా నాయకులు, జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల నాయకులు కార్యకర్తలు జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి కానగల మునెయ్య మరియు ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు తెలిపారు. నేడు జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సమావేశానికి ముఖ్య అతిథులుగా దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కరవది సుబ్బారావు, సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్ పాల్గొంటారు. కావున జిల్లా నాయకులు అందరూ గురువారం ఉదయం 10 గంటలకు సిపిఐ జిల్లా కార్యాలయంచిలకల బావి వద్దకు చేరుకోవాలి.అని వారు తెలిపారు.

ఉద్యానవన పథకాలపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర -రాయచోటి: మండల కేంద్రంలోని పెద్ద కారంపల్లి, హస్తవరం గ్రామ పంచాయతీలో బుధవారం రైతు సేవ కేంద్ర పరిధిలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యానఅధికారి జి.సురేష్ బాబు రైతులకు ఉద్యాన శాఖ పథకాల గురించి రైతులకు వివరించారు. ఉద్యాన సమగ్ర అభివృద్ధి మిషన్ ద్వారా ప్లాస్టిక్ మల్చింగ్, తైవాన్ స్ప్రేయర్లు, కలెక్షన్స్ సెంటర్లు రాయితీల గుర్చి వివరించారు. మామిడి కి వాతావరణ ఆధారిత పంట భీమా గడువును డిసెంబరు 31కి పెంచారన్నారు. ఈ అవకాశాన్ని మామిడి రైతులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. మండల వ్యవసాయ అధికారిణి రాజకుమారి వ్యవసాయ శాఖ పథకాల గురించి రైతులకు వివరించారు.రబీలో సాగుచేసిన పంటలను ఈ పంట ద్వారా నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వి.హెచ్.ఏ సంపూర్ణ, సి.ఆర్.పి లు,రైతులు పాల్గొన్నారు.

రైతులకు న్యాయం జరిగేలా చూస్తాం: జేసీ అతిథిసింగ్

విశాలాంధ్ర-వేంపల్లి: రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని జాయింట్ కలెక్టరు అతిథిసింగ్ హామీనిచ్చారు. వేంపల్లె మండల పరిషత్ సభాభవనంలో రైతులు, ప్లాట్ల యజమానులతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చాగలమర్రి - రాయచోటి నేషనల్ హైవే కి సంబంధించిన అంశాలపై చర్చించారు. రహదారి కారణంగా భూములు కోల్పోతున్న రైతుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని స్పష్టంచేశారు. కార్యక్రమంలో ఆర్డిఓ చిన్నయ్య, తాసిల్దార్ హరినాథ్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ మునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు: ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేస్తోందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి వెల్లడించారు. పట్టణ పరిధిలోని అహోబిలాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన రెవెన్యూ గ్రామ సభకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామస్థాయిలో భూములకు సంబంధించిన అభ్యంతరాలను పరిష్కరించేందుకు సంబంధితశాఖల అధికారుల బృందం సందర్శిస్తుందన్నారు. ఆ సమయంలో భూములకు సంబంధించిన అభ్యంతరాలను భూయమానులు అధికారుల దృష్టికి తీసుకురావచ్చన్నారు. కలెక్టర్, జాయింట్ కలెక్టరు, గ్రామ/మండల స్థాయిలో పిటిషన్లను పరిశీలిస్తారన్నారు. అధికారులు నిర్దేశించిన సమయంలో దరఖాస్తులను స్వీకరించి వాటికి పరిష్కారం అందిస్తారని తెలిపారు. గత ప్రభుత్వం అహంకారంతో తన బొమ్మలు ముద్రించుకున్న పాసుపుస్తకాలను రద్దుచేసి కొత్త పాసు పుస్తకాలు ఇచ్చే కూటమి ప్రభుత్వం ఇప్పటికే శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజల, ప్రభుత్వ ఆస్తుల రక్షణకు ఎన్డీయే ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. తాము కూడా రెవెన్యూ సదస్సులకు స్వయంగా హాజరవుతామని తెలిపారు.

టౌన్ బ్యాంకు ఛైర్మన్‌ను సన్మానించిన ఆర్ఐ

విశాలాంధ్ర-మదనపల్లె: ది మదనపల్లె కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు ఛైర్మన్ నాదెళ్ల విద్యా సాగర్ ని మదనపల్లె నూతన రెవెన్యూ ఆర్.ఐ శేషాద్రి రావు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్.ఐ మాట్లాడుతూ వందేళ్ల చరిత్ర కలిగిన టౌన్ బ్యాంకుకు గతంలో రెండు పర్యాయాలు ఛైర్మనుగా పనిచేసి విజయవంతంగా నడిపించారన్నారు. మూడోసారి ఛైర్మనుగా బాధ్యతలు స్వీకరించడం శుభసూచకమన్నారు. ఛైర్మనుకు తనవంతు సహాయ,సహకారాలు అందిస్తామన్నారు. ఆయన సారధ్యంలో మరింత విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంకు డైరెక్టర్ జోళపాలెం దేవేంద్ర (చిన్ని),పూల మురళి,పెంచుపాడు స్వామి,రామాచార్ల పల్లి యుగంధర్,కార్తీక్,కోటవారిపల్లె వేణు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డును ప్రారంభించిన సర్పంచ్

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ పరిధిలోని బెస్తవీధిలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును బుధవారం మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ టెంకాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం స్థానిక నాయకులు ఆయనను అఫిజ్ శాలువాతో సత్కరించారు.. అనంతరం అక్కడే ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల విద్య సామర్థ్యాన్ని పరీక్షించారు.. ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి పోరుమామిళ్ల మేజర్ పంచాయతీని బద్వేల్ నియోజకవర్గ సమన్వయకర్త రితిష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆధ్వర్యంలో అద్వాన స్థితిలో ఉన్న వీధుల్లో సిసి రోడ్లు నిర్మించి సస్యశ్యామలంగా మారుస్తున్నామన్నారు.. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. పోరుమామిళ్ల మేజర్ పంచాయతీని అభివృద్ధి చేయడమే తమ లక్ష్యం అన్నారు..

తూతూ మంత్రంగా స్కానింగ్ సెంటర్లు తనిఖీలు

విశాలాంధ్ర- పీలేరు: పీలేరు పట్టణం ప్రైవేటు ఆసుపత్రిలోని స్కానింగ్ సెంటర్లు పై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు బుధవారం తనిఖీలు చేశారు ఈ తనిఖీల్లో తూతు మంత్రంగా చేసినట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి గుట్టు చప్పుడు కాకుండా సాగించిన ఈ తనిఖీల్లో ఎలాంటి అవకతవకలు అక్రమాలు లేవని అధికారులు నిర్ధారించారు కేవలం చుట్టుపక్కల మండలాల నుంచి పీలేరు వచ్చి లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకుని పుట్టబోయే బిడ్డ ఆడబిడ్డ అయితే నిర్ధాక్షణంగా స్కానింగ్ సెంటర్లలో గర్భస్రావాలకు నిర్వాహకులు పూనుకుంటున్నారు. ఇందుకోసం భారీ మొత్తంలో డబ్బులు పుట్ట చెబుతున్నట్టు విశ్వసనీయ సమాచారం ఇది ఇలా ఇలా జరుగుతుంటే... విచ్చలవిడి గర్భస్రావాలకు పాల్పడుతున్న స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులను విడిచిపెట్టి ఏమీ అనకుండా అధికారులు కాసులకు కక్కుర్తి పడి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు గతంలో ఎన్నో చూసా. గర్భస్రావాలు చేయించుకుంటే జరిగే నష్టాలు గురించి అధికారులు వివరించారు. అది నేరమని క్రిమినల్ చర్యలకు బాధ్యులవుతారని స్కానింగ్ సెంటర్ల నిర్వహణకు అధికారులు చెప్పకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. పీలేరు కేంద్రంగా స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు మాఫియా అవతారం ఎత్తి బాధితులు నుంచి వేల కు వేలు దండుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి గతంలో జరిగిన సంఘటనలే ఇందుకు నిదర్శనం

పాలకులు న్యాయ వ్యవస్థను ప్రజలకు దూరం చేస్తున్నారు

భారత న్యాయవాదుల సంఘం ఆరోపణ

విశాలాంధ్ర- కడప రూరల్ : కక్షి దారుల వివాదాలను సత్వరం పరిష్కరించడానికి న్యాయవ్యవస్థను ప్రజల ముంగిట్లోకి తీసుకోవాల్సిన పాలకులు ప్రజలకు దూరం చేయడం సరైనది కాదని భారత న్యాయవాదుల సంఘం కడప ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సుబ్రహ్మణ్యం వర్కింగ్ ప్రెసిడెంట్ టి ఈశ్వర్ అన్నారు గత పది రోజులుగా జీవో నెంబర్ 145 వ్యతిరేకంగా కడప బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరాహార దీక్షల పదవరోజు నిరాహార దీక్షలో కడప ఉమ్మడి జిల్లా భారత న్యాయవాదుల సంఘం నాయకులు సుబ్రమణ్యం ఈశ్వర్ ఆనంద్ కుమార్ పి. రెడ్డయ్య నాగమణి రవిశంకర్ నిరంజన్ ఉత్తేజ్ కుమార్ నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐఏఎల్ జిల్లా అధ్యక్షులు సుబ్రహ్మణ్యం వర్కింగ్ ప్రెసిడెంట్ ఈశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏ జీవో తీసుకొని వచ్చిన, చట్టం చేసిన అప్పటివరకు ప్రజలకు ఉన్న సౌకర్యం కంటే మెరుగైనదిగా ఉండాలని అలాకాకుండా ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా ఉండకూడదని అన్నారు జీవో నెంబర్ 145 పుణ్యమా అని రాష్ట్రవ్యాప్తంగా 13 జిల్లా కేంద్రాల్లో ఉన్న ఫస్ట్ ఏడిజె కోర్టులలో ఇప్పటివరకు జరుగుతున్న ఎన్ డి పి ఎస్ యాక్ట్ కు సంబంధించిన కేసులన్నీ జిల్లా కేంద్రాల్లో జరిగే అవకాశం ఉండదని వారన్నారు. ప్రజలకు సత్వర న్యాయం అందించాల్సిన అవసరం ఉందని కానీ మన పాలకులు మాత్రం న్యాయ వ్యవస్థను ప్రజలకు దూరము చేసే విధంగా ప్రవర్తించడం బాధ కలిగించే విషయమని వారన్నారు. ఈ కార్యక్రమంలో కడప బార్ సోసియేషన్ అధ్యక్షులు గురప్ప ఐఏఎల్ ప్రధాన కార్యదర్శి మారుతి రెడ్డి సిపిఐ నగర కార్యదర్శి వెంకట శివ మహిళా సంఘం నాయకురాలు భాగ్యలక్ష్మి ఏఐటియుసి జిల్లా డిప్యూటీ కార్యదర్శి బాదుల్లా బికేఎంయు డిప్యూటీ కార్యదర్శి మల్లికార్జున రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మనోహర్ రెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి దస్తగిరి రెడ్డి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్ సిపిఎం నగర కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి నిరాహార దీక్ష శిబిరానికి మద్దతు తెలిపారు బద్వేలు జమ్మలమడుగు మైదుకూరు నందలూరు బార అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు దీక్షకు మద్దతు తెలిపారు.

మినీ గోకులంలను పరిశీలించిన పీడీ

విశాలాంధ్ర-రామాపురం : మండలంలోని నల్లగుట్టపల్లి గ్రామపంచాయతీలో క్యాటిల్ షెడ్, నల్లగుట్టపల్లి, కేజీబీ స్కూల్ దగ్గర సీసీ రోడ్డు. సుద్దామళ్ళ జిపిలో క్యాటిల్ షెడ్‌ను బుధవారం. ఉపాధి పిడి వెంకటరత్నం తనిఖీ చేశారు. అనంతరం స్త్రీ శక్తి సభాభవన్‌లో ఉపాధి సిబ్బంది అందురుతో అన్ని ప్యారమిటర్స్ మీద సమీక్ష సమావేశం నిర్వహించారు. అలాగే క్యాటిల్ షెడ్స్ మండలంలో 74 మంజూరు అయ్యాయి ఇవి అన్ని కూడా ఈ నెల 31వ తేదీ లోపల పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈసీ శివయ్య టెక్నికల్ అసిస్టెంట్లు ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

పలు ఆలయాల్లో ధనుర్మాసం పూజలు

విశాలాంధ్ర- రామాపురం: మండలంలోని పలు ఆలయాల్లో బుధవారం ధనుర్మాస పూజలు అభిషేకాలు నైవేద్యాలు జరుగుతున్నాయి. ప్రతి ఏడాది ఈ ధనుర్మాస పూజలు డిసెంబర్ 16 నుంచి జనవరి 14 మకర శంకరం వరకు నిర్వహించడం ఆణువైతిగా వస్తుంది. ధనుసంక్రమంలోకి రవి ప్రవేశముతో ధనుర్మాసం ప్రారంభమవుతుంది. దీంతో ఆలయాలలో గోదాదేవి వైష్ణవి దేవాలయాల్లో పూజలు విశేషంగా జరుపుతున్నారు. మండలంలోని నీలకంఠరావుపేట కోదండ రామాలయం వాసవి కన్యక పరమేశ్వర ఆలయంలో ఈ పూజలు నిర్వహిస్తున్నారు.

నాణ్యత ప్రమాణాలలో

వైవియూ మెరుగైన పనితీరు

ఐఎస్ఓ ప్రతినిధుల బృందం సంతృప్తి

అభివృద్ధికి వైవియుకు పలు సూచనలు

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం నాణ్యత ప్రమాణాలతో ఉన్నత పనితీరును కనపర్చినప్పటికీ మరింత ప్రగతి దిశగా వేగంగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందని ఇంటర్నేషనల్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్(ఐఎస్ ఓ) ప్రతినిధి హెచ్.వై.ఎం. ఇంటర్నేషనల్ సీఈవో ఆలపాటి శివయ్య స్పష్టం చేశారు. యోగివేమన విశ్వ విద్యాలయంలో ఇంటర్నేషనల్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్(ఐఎస్ఓ) ప్రతినిధుల బృందం రెండు రోజుల సందర్శన పూర్తయింది. అనంతరం ఐ క్యు ఏసి ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి, కుల సచివులు ఆచార్య పి పద్మ, ప్రధానాచార్యులు రఘునాథ రెడ్డి , అన్ని శాఖల అధిపతులతో సమావేశమయ్యారు. సందర్భంగా సీఈఓ శివయ్య మాట్లాడుతూ రెండు రోజుల విశ్వవిద్యాలయ సమగ్ర పరిశీలనలో బృందం దృష్టికి వచ్చిన పలు అంశాలను ప్రస్తావించారు. బోధన, పరిశోధనలు, పరిసరాలు నాణ్యమైనవిగా ఉన్నాయని తెలిపారు. శాఖల వారీగా ఐదు వరకు గ్రేడులు ఇచ్చారు. అక్కడక్కడ రికార్డుల నిర్వహణ మెరుగు కావలసి ఉందన్నారు. ప్రతి డాక్యుమెంట్ కు సంబంధించిన ఆధారం ఫైలింగ్ చేయాలని తెలిపారు. విద్యుత్ పొదుపు పాటించాలన్నారు. అన్ని శాఖలు బాగా పనిచేస్తున్నాయని ప్రశంసిస్తూనే మరింతగా పనిచేస్తే ఉన్నతమైన న్యాక్ గ్రేడును వైవీయూ సొంతం చేసుకుంటుందన్నారు. హెచ్.వై.ఎం. ఇంటర్నేషనల్ ఆడిటర్ టి. సుమాదేవి మాట్లాడుతూ వైవియు అభివృద్ధికి మెరుగైన సూచనలు చేశారు. ఉపకులపతి ఆచార్య కె.కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఐఎస్ ఓ ప్రతినిధుల బృందం విశ్వవిద్యాలయానికి సంబంధించి వాస్తవ నివేదికను ఇచ్చిందని, వారి సూచనలు పాటించి అభివృద్ధి దిశగా ముందుకు వెళతామన్నారు. కుల సచివులు ఆచార్య పి పద్మ మాట్లాడుతూ ఫైల్ మేనేజ్మెంట్ పై బోధనేతర సిబ్బందికి శిక్షణ ఇస్తామన్నారు. ప్రధానాచార్యులు ఎస్ రఘునాథ రెడ్డి మాట్లాడుతూ ప్రతి డాక్యుమెంటేషన్‌కు ఇకపై ఆధారాలు ఉండేలా చూస్తామన్నారు. రెండు రోజుల బృందం పరిశీలనలో సమన్వయం చేసిన ఐక్యు ఏసి సంచాలకులు డాక్టర్ ఎల్ సుబ్రహ్మణ్యం శర్మ సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఐ ఎస్ ఓ ప్రతినిధులకు, వై వి యు అధ్యాపకులకు సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఐక్యూఏసి డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ సుభాష్ చంద్ర, సభ్యులు ఆచార్య రియాజున్నిసా, డాక్టర్ లక్ష్మీప్రసాద్, డాక్టర్ టి.శ్యామ్‌స్వరూప్, డాక్టర్ దాక్షాయని, అన్ని శాఖల అధిపతులు పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలకు ఎన్ఏఏసీ బీ++ రావడం సంతోషం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమం నందు గల శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఎన్ఏసీసీ బీ++ గుర్తింపు రావడం సంతోషం అని కళాశాల కరస్పాండెంట్ అరకటవేముల హరినారాయణ పేర్కొన్నారు. ఈ ఎన్ఏఏసీ అక్రిడేషన్ గాను సీజీపీఏ 2.86 పాయింట్స్ రావడం జరిగిందని దీనికి గాను ఎన్ఏఏసీ నందు బి ప్లస్ రావడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి అభినందించారు. ప్రొద్దుటూరులో బి++ సాధించిన మొదటి కాలేజీగా శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ ఉండడం చాలా సంతోషకరమని విద్యార్థిని, విద్యార్థులకు మంచి సౌకర్యాలతో కూడినటువంటి ఉన్నతమైన విద్యను ఇస్తున్నటువంటి 20సంవత్సరాల ఈ కళాశాల ఇంకా అభివృద్ధి చెందాలని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ అరకటవేముల హరి నారాయణ మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు మంచి విద్యను అందించడానికి అన్ని మెరుగైన సౌకర్యాలను అనగా మంచి కంప్యూటర్ ల్యాబ్, ఈ క్లాస్ రూమ్, ల్యాబ్స్, లైబ్రరీ, క్లాస్ రూమ్స్, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, స్పోర్ట్స్ అండ్ గైడ్స్ వీటన్నిటికి ఎన్ఏఏసీ నందు బి ++ గుర్తింపు రావడం ఆనందంగా ఉందని దీనికి సహకరించిన కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం మరియు కళాశాల శ్రేయోభిలాషులు, మిత్రులు అందరికి ధన్యవాదాలు తెలిపారు.

గ్రామీణ విత్తనోత్పత్తి పథకంపై శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర -వేముల : గ్రామీణ విత్తనోత్పత్తి పథకంపై శిక్షణా కార్యక్రమం బుధవారం మండల వ్యవసాయ అధికారి వి.చెన్నారెడ్డి ఆధ్వర్యంలో చాగలేరు రైతు సేవ కేంద్రంలో గ్రామీణ విత్తనోత్పత్తి పథకంపై కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శ్రీమతి సాయి మహేశ్వరి మరియు జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారిని శైలజ రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ గ్రామీణ విత్తనోత్పత్తి పథకం ద్వారా చాగలేరు గ్రామంలో శనగ ఫౌండేషన్ విత్తనాలను 50 శాతం సబ్సిడీతో 12.5 క్వింటాళ్లుపంపిణీ చేయడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త మాట్లాడుతూ శనగ సాగులో తక్కువ ఖర్చుతోఅధిక దిగుబడి సాధించడానికి మేలైన యాజమాన్య పద్ధతులను వివరించారు జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారిని శైలజ శనగలో తడి వేరుకుళ్ళు తెగులు గురించి మాట్లాడుతూ ఈ వ్యాధి లక్షణాలు మొదలు కుళ్ళు తెగులు లక్షణాలని పోలి వుంటాయి. పొలంలో మొక్కలు అక్కడక్కడ ఎండిపోవును. ఈ తెగులు మొలక దశ నుండి విత్తిన ఆరు వారాల వరకు ఎక్కువ తేమ కలిగిన నేలల్లో గమనించవచ్చు. సాగు నీటి ద్వారా పండించే శనగలో ఈ తెగులు పెరుగుదల అధికంగా గమనించవచ్చు. వ్యాధి సోకిన మొక్కలు పసుపు రంగులోకి మారి ఆకులు మరియు కాడలు వ్రేలాడడం గమనించవచ్చు. ముదురు గోధుమ రంగు మచ్చల క్రింది భాగములోని కాండం మరియు వేర్లు కుళ్ళడం మరియు అక్కడ గులాబీరంగు బూజు ఎదుగుదలను గమనించవచ్చు. ఈ వ్యాధి కారకం చల్లని ఉష్ణోగ్రతలు మరియు నేలలో తేమ అధికముగా వున్నప్పుడు త్వరగా వ్యాప్తి చెందుతుంది. పంట మీద తెగులు లక్షణాలు గమనించిన వెంటనే హెక్సాకోనజోల్ 2 మిలీ లేదా కార్బెండజిం మాంకోజెబ్ ఏ 2గ్రా మరియు 19:19:19 ఏ 10 గ్రాములు లీటరు నీటికి కలిపి మొక్క మొదళ్లుతడిచేటట్లు పిచికారీ చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో చాగలేరు వ్యవసాయ అసిస్టెంట్ లలిత, రైతులు పాల్గొన్నారు

ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలి

ఎస్టియు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు అంకం శివారెడ్డి

విశాలాంధ్ర -రాయచోటి: ఉద్యోగులకు రావలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని అన్నమయ్య జిల్లా ఎస్టియు అధ్యక్షులు అంకం శివారెడ్డి అన్నారు. బుధవారం రాజంపేట పట్టణ కేంద్రంలోని మన్నూరు ఉన్నత పాఠశాలలో రీజనల్ కన్వీనర్ నరసింహులు ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్టియు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు అంకం శివా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు రెండు సంవత్సరాలుగా పీఎఫ్ బకాయిలు ఏ.పి.జి. యల్.ఐ. బకాయిలు, సరెండర్ లీవ్‌కు రావలసిన నగదు, మెడికల్ రెంబర్స్ మెంట్ వంటి ఎటువంటి బిల్లులు చెల్లించకుండా గత ప్రభుత్వం ఉద్యోగుల ను ఏడిపించగా, కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అవుతున్న ఉద్యోగుల పెండింగ్ బకాయిలపై ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడం చాలా బాధాకరమని తెలిపారు. అనంతరం ఎస్ టి యు రాష్ట్ర సంయుక్త అధ్యక్షులు సుబ్రమణ్యం రాజు మాట్లాడుతూ ప్రతినెల ఉపాధ్యాయుల సర్దుబాటు పేరుతో ఉపాధ్యాయులను ఇబ్బందికి గురి చేయటం మంచిది కాదన్నారు. ఉపాధ్యాయుల లోటు లేకుండా విద్యా వాలంటీర్లను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 117 జీవో రద్దును స్వాగతిస్తున్నామని, అదే విధంగా హై స్కూల్ ప్లస్ స్థానంలో జిల్లా పరిషత్ జూనియర్ కాలేజీలను ఏర్పాటు చేసి ఉపాధ్యాయులకు రెండు ఇంక్రిమెంట్లతో కూడిన ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.పి.ఆర్.సి.గడువు ముగిసి సంవత్సరకాలం దాటుతున్నా ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందనలేక పోవడం బాధాకరం అన్నారు. వెంటనే ఐ.ఆర్.ను ప్రకటించి. బకాయి ఉన్న డి.ఎ. లను చెల్లించాలని లేకుంటే సంఘ పరంగా ఆందోళన చేపట్టడాని కి సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు ఓబులేశు, రాధాకృష్ణ, శ్రీనివాస వర్మ లను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు అల్లం అశోక్ కుమార్, ఎల్లయ్య,మురళీ మనోహర్, జిల్లా బాధ్యులు శ్రీనివాసులు,రవిశంకర్ రెడ్డి, శివారెడ్డి సీనియర్ నాయకులు ఓబులేష్ పిల్లి రామకృష్ణ,నరేంద్ర, గోపాల్ రెడ్డి, సత్యనారాయణ,స్వామినాద్ యానదయ్య, గంగాధర్, వేణుగోపాల్, రాజంపేట, నందలూరు, పుల్లంపేట, పెనగలూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, ముఖ్య నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

22న దివ్యాంగులకు ఉచిత కృత్రిమ కాలు, చెయ్యి అమరిక

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఈనెల 22వ తేదీ ఆదివారం మానవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచిత జైపూర్ కృత్రిమ కాలు, చెయ్యి ఏర్పాటు పట్టణంలోని వెంకటేశ్వర్ల పేటలోని సరస్వతి విద్యామందిరంలో కార్యక్రమం ఏర్పాటుచేయనున్నట్లు మానవతా స్వచ్ఛంద సంస్థ కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు ఇంద్ల భాగ్యలక్ష్మి(రిటైర్డ్ లెక్చరర్, మానవతా అధ్యక్షులు), మానవతా చైర్మెన్ వంకదారు కళాపతి(రిటైర్డ్ ప్రిన్సిపాల్), ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, విశిష్ట అతిథిగా మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, ప్రత్యేక అతిథిగా నన్నుతి శ్రీనివాసులు(ఐశ్వర్య లక్ష్మి జ్యువెలర్స్, గౌరవ డైరెక్టర్ మానవతా), డా.కాత్య (గైనకాలజిస్ట్) జ్యోతి ప్రజల్వన చేస్తారని తెలిపారు. దివ్యాంగులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మొక్కలు నాటడం కాలుష్యాన్ని పెంపొందిస్తాం

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండల పరిధిలోని గ్రామాల వారీగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పచ్చదాన్ని పెంపొందించాలని గ్రామాలలో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఉమ్మడి వనరుల అభివృద్ధి సమితి ఆధ్వర్యంలో మొక్కలు నాటండి పచ్చదనాన్ని నింపండి బిమరం మండలం ఉమ్మడి వనరుల అభివృద్ధి సమితి కి సంబంధించి 11 పంచాయితీలు గాను వివిధ గ్రామాలలో రెవెన్యూ గ్రామ కొండలు గుట్టలు చెరువు వంకలు వాటికి సంబంధించి భూములలో మొక్కలు నాటాలని వివిధ గ్రామాల నుంచి వచ్చిన గ్రామ ప్రతినిధులతో ఉమ్మడి వనరుల జిల్లా క్లస్టర్ కోఆర్డినేటర్ ఎర్రంపల్లిరవి తెలియజేస్తున్నారు మొక్కలు నాటడం వల్ల ఉమ్మడి అవసరాలకు వర్షాలు కురవడం వల్ల పపంటలు పశువులు మంచి సంపాదన సంపాదించిన వారిగా భావితరాలకు మంచి భవిష్యత్తును అందించిన వారు అవుతామని వారు తెలియజేస్తున్నారు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

మేయర్‌కు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన నిర్మల స్కూల్ యాజమాన్యం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : క్రిస్మస్ పండుగ సందర్భంగా బుధవారం కడప నగరం మేయర్ సురేష్ బాబు కు నగరపాలక సంస్థలోని ఆయన చాంబర్లో క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కుల మతాలకు అతీతంగా కడపలో ఒక మంచి సంప్రదాయం ఉందని అన్ని మతాలవారు అన్ని కులాల వారు కలిసి అన్ని పండగలు చేసుకోవడం సంతోషంగా విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, కార్పొరేటర్లు బాలస్వామి రెడ్డి, రెడ్డి ప్రసాద్, త్యాగరాజు, కె.బాబు, శంకరాపురం సింధు, తదితరులు ఉన్నారు.

22న ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఎస్.దస్తగిర్ సాహెబ్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మౌలానా ఆజాద్ వీధిలోని సన్‌షైన్ హాస్పిటల్ నందు 22వ తేదీ ఆదివారం నాడు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు స్త్రీ వ్యాధి నిపుణులు డాక్టర్ నజ్మాబీ జాన్, షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ కె.మహమ్మద్ ఇర్ఫాన్‌లు తెలిపారు. జనరల్ విభాగంలో బి.పి, షుగర్, థైరాయిడ్ గుండె సంబంధిత వ్యాధులు, ఉబ్బసము, నరముల బలహీనత, గ్యాస్ట్రబుల్, కామెర్లు, విరేచనాలు, వాంతులు, పక్షవాతము, తిమ్మిర్లు, దగ్గు, టి.బి, ఆస్తమా, డెంగ్యూ, మలేరియా మొదలగు విషజ్వరములతో పాటు అన్ని రకముల పురుగు మందులు(పాయిజన్) కేసులు (పాముకాటు, తేలుకాటు) చూడటం జరిగిందని తెలిపారు. 24గంటలు ఎమర్జెన్సీ సేవలలో గర్భవతులకు హై బీపీ, షుగర్, రక్తహీనత, థైరాయిడ్ మొదల గునవి, బాలింతలకు సంబంధించిన సమస్యలు, గర్భ నిరోధక సేవలు, నెలసరి సమస్యలు, సంతాన సాఫల్య సేవలు, సమయం లో కడుపు నొప్పి మొదగలునవి, అండాశయ నీటి బుడగలు, తెల్లబట్ట, గర్భసంచి ఇన్ఫెక్షన్లు, గర్భసంచి ముఖద్వారం, క్యాన్సర్ స్క్రీనింగ్, పేగు జారడం, రొమ్ము సమస్యలు మరియు రొమ్ము గడ్డలు, బాలికలకు గర్భసంచి ముఖ ద్వారాం, క్యాన్సర్ టీకాలు వేయబడుతుందని, సాధారణ కాన్పులు, సిజేరియన్ ఆపరేషన్లు చేయడం జరుగుతుందన్నారు. ఉచిత వైద్య శిబిరంలో పాల్గొనదలచిన వారు తమ పేర్లను ముందుగానే నమోదు చేసుకోవాలని తెలిపారు. ఎస్‌డిఎస్ జ్యువెలర్స్ సౌజన్యంతో మరిన్ని వివరాలకు 73306 53319 అనే నంబరుకు సంప్రదించాలని కోరారు.

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ

మండల అభివృద్ధి అధికారి వెంగముని రెడ్డి

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల పై రెండో విడత శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు మండల అభివృద్ధి అధికారి, వెంగముని రెడ్డి పర్యవేక్షణలో విస్తరణ అధికారి ఈవోపీఆర్డి కుమారరంగయ్య ఆధ్వర్యంలో సుస్థిర రాభివృద్ధి లక్ష్యాలను ఉద్యమ స్ఫూర్తి తో సాధించాలని ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన సుస్థిర రాభివృద్ధి లక్ష్యాలను ఉద్యమ స్ఫూర్తి తో సాధించాలని భారతదేశం ప్రపంచ దేశంలో పోటీపడి అభివృద్ధి సాధించినప్పటికీ ఎస్ డి జి నందు 9థీమ్స్ లో మన దేశము బాగా ఎన్నుకుబడి ఉండుట బాధాకరంగా అందులో ప్రాధాన్యత అంశాలైన అక్షరాస్యత ఆరోగ్యం పేదరికం పోషకాహారము స్వచ్ఛమైన తాగునీరు గ్రామీణ పారిశుద్ధం మౌలిక సదుపాయాలు కల్పన మొదలైన అంశాల్లో బాగా వెన్నుకుబడిన్నారు అలాగే 2019నుండి ఇంతవరకు, శ్రీ కాళహస్తి,బాపట్ల కడపలో శిక్షణ ఇచ్చి చైతన్యపరిచేందుకు అన్ని మండలాలలో జరుగుతుం దన్నారు2030 నాటికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో అధికమించేందుకు అన్ని గ్రామ పంచాయతీలలో అభివృద్ధి చెందేందుకు తయారు చేసుకోవాలని అన్ని అవకాశాలు కొరకే శిక్షణ క్లాసులను నిర్వహించడం జరిగిందన్నారు, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల ప్రాముఖ్యత సాధించాలని భారతదేశంలో ప్రపంచం దృష్టికి సాధించాలని పక్క దేశాలతో పోటీపడే స్థాయికి రావాలని గ్రామాల అభివృద్ధి కోసమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ స్వచ్ఛం ఆంధ్ర ఉండాలని లక్ష్యంతో ముందుకు పోతున్నారన్నారు ఈ కార్యక్రమంలో, మండల స్థాయి అధికారులు, ఏవో, మల్లికార్జున రావు సుజనేంద్ర విద్యాశాఖ అధికారి, పుల్లయ్య అంగన్వాడి సూపర్వైజర్లు, శారద ప్రత్యూష హౌసింగ్ ఏఈ, జ్యోతి , హెల్త్ సిబ్బంది ఏఎన్ఎంలు పంచాయతీ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులకు తీపి కబురు!

విశాలాంధ్ర - కడప, :ఆర్టీసీలో రాత్రి వేళల్లో విధులు నిర్వహించే ఉద్యోగులకు రాత్రి భత్యం మంజూరు చేస్తూ ఎన్డీయే ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో రాత్రి భత్యం రద్దు చేయడంతో ఉద్యోగుల సంఘాల వివిధ రూపాల్లో పోరాటాలు చేశాయి. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రాత్రి భత్యం ఇవ్వాలని వినతులు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో రాత్రి విధులు నిర్వహించేవారికి భత్యం మంజూరు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో డ్రైవర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.జిల్లాలోని కడప, మైదుకూరు, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్టీసీ డిపోల్లో 850 మంది డ్రైవర్లు, కండక్టర్లు విధులు నిర్వహిస్తున్నారు. వీరిలో 600 మంది రాత్రివేళల్లో విధులకు వెళ్తారు. వీరికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం నెలవారీ జీతం కాకుండా అదనంగా రాత్రి అలవెన్స్లు వర్తిస్తాయి. రూ.150, చొప్పున రాత్రి భత్యం ఇస్తారు. ఒక్కో డిపోలో సుమారు 20 నుంచి 50 బస్సు సర్వీసులు రాత్రి వేళల్లో సుదూర ప్రాంతాలైన హైదరాబాద్, విజయవాడ, చెన్నై, బెంగళూరు ప్రాంతాలతో పాటు కర్నూలు, నెల్లూరు, చిత్తూరు, అనంత పురం తదితర ప్రాంతాలకు కూడా డ్రైవర్లు రాత్రి విధులకు వెళ్తారు. ఒక్కో డ్రైవరుకు నెలకు రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకు రాత్రి భత్యం అందనుంది.



కిశోరి వికాసం..బాలిక భవిష్యత్తుకు పునాది : ఎంపిడిఓ జవహర్ బాబు

విశాలాంధ్ర-గాలివీడు: కిశోర వికాసం కార్యక్రమం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని,ఉజ్వల, ఆరోగ్యకరమైన, సాధికారిత దిశగా ఆమె వేసే అడుగుకు సమిష్టి కృషితో చేయూతనిద్దామని ఎంపిడిఓ జవహర్ బాబు అన్నారు. బుధవారం స్థానిక వెలుగు కార్యాలయం నందు లక్కిరెడ్డిపల్లి ప్రాజెక్ట్ డైరెక్టర్ అధ్యక్షతన కిశోరి వికాసం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11 నుంచి 18 ఏళ్ల బాలికలు చదువుపై దృష్టి పెట్టేలా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. 18 ఏళ్లు నిండకుండా పెళ్లి చేసుకోకూడదని చెప్పారు. 18ఏళ్లలోపు వివాహాలు చేస్తే పోలీస్ స్టేషన్లో గానీ, ఐసిడిఎస్ అధికారులకు గానీ సమాచారం అందించాలని సూచించారు. ప్రతి బాలిక తన పూర్తి సామర్థ్యాన్ని తెలుసుకోగలిగేలా సమగ్రాభివృద్ధి సొంతం చేసుకొనేలా ఈ కార్యక్రమం ద్వారా చేయూతనివ్వనున్నట్టు వివరించారు. బాలికలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకొనేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు వెల్లడించారు. బాలికల్లో ఆత్మరక్షణ శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం, డిజిటల్ భద్రత, సైబర్క్రైమ్, ఆన్లైన్ వేదికలపై జాగ్రత్తగా వుండేలా అవగాహన కల్పించనున్నట్టు తెలిపారు.బాలికలు అన్ని విధాలా ఎదగడానికి ఉన్న అడ్డంకులను తొలగించడంలో పటిష్ట భాగస్వామ్యం ఉండాలన్నారు. డ్రాపౌట్స్ తిరిగి చదువుకొనేలా ప్రోత్సహించడం, నైపుణ్యాభివృద్ధి, వృత్తి విద్య, ఉపాధి అవకాశాలు పెంచడం, రక్తహీనతను నివారించడం, బాల్య వివాహాలను అడ్డుకోవడం, యోగా, శారీరక వ్యాయామాన్ని ప్రోత్సహించడం తదితరాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యాధికారి శ్రీనువాసులు, వైద్యాధికారి,ఏ ఎస్ ఐ అంజిరెడ్డి,ఏపీఎం శు భ్రమణ్యం,ఐసీడీఎస్ సిబ్బంది,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాలలో వీధి దీపాలు ఏర్పాట్లు

తెదేపా నాయకుడు కానాల మల్లికార్జున రెడ్డి

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోనే రేకల కుంట పంచాయతీ పరిధిలో ఉన్న డి అగ్రహారం రామాపురం గ్రామాలలో వీధిదీపాలను ఏర్పాట్లను తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కానాల మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో గ్రామాలలో ఏర్పాట్లు పంచాయతీ సిబ్బందితో కలిసి ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవి ప్రాంతం కావడంతో ఈ ప్రాంతంలోకి విషపురుగులు అడవి పందులు చంచరిస్తున్నాయని ప్రజల భయం వలన గురవుతుండడంతో విద్యుత్ దీపాలను ఏర్పా ట్లు చేయడం జరిగిందన్నారు. రామాపురం ప్రాంతాలలో క్రిస్మస్ జనవరి సంక్రాంతి పండగను ఉద్దేశించి వీధిదీపాలను ఏర్పాట్లు చేసి ప్రజలకు తాగునీటి సమస్యలు మౌలిక సదుపాయాలల్లో మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాలతో మండల తెలుగుదేశం పార్టీ సుబ్బారెడ్డి సహాయం సహకారాలతో అన్ని గ్రామాలలో వీధి దీపాలను ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాలు కూడా కల్పిస్తున్నామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు అధికారులు కూడా సహకరిస్తున్నారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవీంద్రబాబు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైసిపి అరాచక పాలనలో ఇబ్బందులు పడ్డ దళితులకు న్యాయం చేయండి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : వైసిపి అరాచక పాలనలో అన్యాయాలను ఎదుర్కొన్నందుకు తెలుగుదేశంపార్టీ కార్యకర్తల పైన అక్రమ కేసులు పెట్టి అనేక విధాలుగా ఇబ్బందులకు గురిచేసిన దళితులకు నామినేటెడ్ పదవుల్లో న్యాయం చేసి ఆదుకోవాలని రాజంపేట పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షులు పులేల రమేష్ బాబు బుధవారం విజయవాడలోని నారా లోకేష్ నివాసంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి ఐటి కమ్యూనికేషన్ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు దృష్టికి తీసుకుపోయి ఇబ్బందులను వివరించి మొరపెట్టుకున్నారు.వైసిపి పాలనలో గత ప్రధాన ప్రతిపక్ష నాయకులు, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తంబళ్లపల్లి నియోజకవర్గం, కురబలకోట మండలంలోని అంగళ్లలో ర్యాలీగా పోతున్న సమయంలో వైసిపి అల్లరి మూకలు దాడులు చేసిన సమయంలో కోడూరులో నిరసన కార్యక్రమాలు చేపట్టి పోలీసుల చేత లాఠీ దెబ్బలు తిన్నాం, నంద్యాలలో అర్ధరాత్రి సమయంలో చంద్రబాబు నాయుడు ను అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపిన సమయంలో పోలీసులకు ఎదురొడ్డి 52 రోజుల పాటు రిలే నిరాహారదీక్షలు చేపట్టి పోలీసుల చేత లాఠీ దెబ్బలు తిని అనేక విధాలుగా ఇబ్బందులు పడ్డామని లోకేష్ బాబు దృష్టికి తీసుకుపోయామని రమేష్ బాబు తెలిపారు. సానుకూలంగా స్పందించిన మంత్రి లోకేష్ బాబు తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని పాత్రికేయులకు తెలిపారు.రమేష్ తో పాటు తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు ఓబిలి చంద్రమౌళి,సినిమాల నరేష్, జనార్ధన, ఈశ్వరయ్య తదితరులు మంత్రి లోకేష్ బాబు ను కలసిన వారిలో ఉన్నారు.

మానవాళి పరిరక్షణకు అందరూ సహకరించండి

విశాలాంధ్ర-రాయచోటి: ప్రస్తుత సమాజంలో మానవాళి భూ పరిరక్షణకు మేధావులు అన్ని శాఖల ఉద్యోగులు ప్రజలను చైతన్యం చేయాల్సిన అవసరం ఉందని సేవ్ ఎర్త్ నోవార్ అని ఇమ్యూనిటీ రియల్ ఆర్గనైజేషన్ ఫౌండర్ లయన్ సతీష్ కుమార్ కోరారు. బుధవారం సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడులను ర్యాలీలో పాల్గొనాలని వినతి పత్రాలు అందజేశారు. ర్యాలీ ఉదయం 9 గంటలకు ప్రభుత్వ జూని యర్ కాలేజ్ నుంచి ప్రారంభమై శివాలయం వరకు ర్యాలీ ఉంటుం దని అన్నారు. ర్యాలీలో మేధావులు స్వచ్ఛంద సంస్థల సభ్యులు ప్రజలు విద్యార్థులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

భూపేష్‌ను కలిసిన నీటి సంఘం అధ్యక్షులు

విశాలాంధ్ర- యర్రగుంట్ల : పోట్లదుర్తి డిస్ట్రిబ్యూషన్ కెనాల్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు గా ఏకగ్రీవం గా ఎన్నికైన మండల పరిధిలోని గోపులాపురం గ్రామానికి చెందిన ఎద్దుల వెంకట సుధాకర్‌రెడ్డి, పోట్లదుర్తి గ్రామానికి చెందిన వెదురు పెద్ద కొండారెడ్డి బుధవారం నియోజకవర్గ తెదేపా బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తమ ఎన్నికకు అన్ని విధాలుగా సహకరించి నందుకు వారు భూపేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. భూపేష్ మాట్లాడుతూ సాగునీటి పరంగా ఆయకట్టు రైతుల ప్రయోజనాలకు కృషి చేయాలని సూచిం చారు. ఈ కార్యక్ర మంలో చిన్నదండ్లూరు గ్రామ మాజీ సర్పంచ్ నల్లపురెడ్డితో పాటు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఢిల్లీలో నితిన్ గడ్కారీ కలిసిన రితేష్ రెడ్డి

విశాలాంధ్ర-బద్వేల్ : టీడీపీ బద్వేల్ నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర రోడ్డు రవాణా రహదారుల మంత్రివర్యులు నితిన్ గడ్కారీ ని కలుసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నియోజక వర్గ పరిధిలో రోడ్ల అభివృద్ధికి నిధులను కేటాయించాలని రెండు, నాలుగు వరుసల రహదారులను మంజూరు చేయాలని, నియోజకవర్గంలోని ప్రధాన రహదారులను జాతీయ రహదారులకు అనుసంధించాలని నియోజకవర్గం లో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను త్వరితగద్దినా పూర్తి చేయాలని కోరినట్లు పేర్కొన్నారు. బద్వేల్ నియోజకవర్గం వెనుకబడిన నియోజకవర్గమని దాని అభివృద్ధికి సహకరిం చాలని ఇప్పటికే పలు మార్లు అభ్యర్థించినట్లు గుర్తు చేసామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

జమిలి ఎన్నికల బిల్లులు రాజ్యాంగానికి వ్యతిరేకం

డీసీసీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి

విశాలాంధ్ర-కలసపాడు : బుధవారం కలసపాడు నుండి ఎన్.డి. విజయ జ్యోతి ఒక ప్రెస్ నోటును విడుదల చేస్తూ, కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ జమిలి ఎన్నికలను అమలు చేయడానికి లోక్సభలో రెండు బిల్లులు ప్రవేశపెట్ట డం, వాటిని సంయుక్త పార్లమెంట్ కమిటీకి పంపించడం చట్ట వ్యతిరేకమని పేర్కొన్నారు. మొదటి బిల్లు లోక్సభ మరియు రాష్ట్ర అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు జరగడం. రెండవ బిల్లు కేంద్ర పాలిత ప్రాంతం సవరణ బిల్లుబీ పుదుచ్చేరి, ఢిల్లీ, జమ్మూ అండ్ కాశ్మీర్ వీటికి కూడా లోక లోక్సభ తో పాటు ఎన్నికలు జరగాలని బిల్లు ఉద్దేశం.ఈ చర్య రాజ్యాంగం యొక్క ప్రాథమిక నిర్మాణంపై దాడిగా ఉందని, లోక్సభకు అవసరమైన శాసన అధికారాన్ని మించినదిగా ఉందని ఆమె అన్నారు. రాజ్యాంగ సవరణ వల్ల రాష్ట్ర శాసనసభల అధికారాన్ని క్షీణింపజేస్తూ, ప్రజల నిర్ణయాధికారాన్ని కించపరచడం గా ఉందన్నారు.ఇది ఎన్నికల సంస్కరణ కాదని, కేవలం ఒక వ్యక్తి కోరికను, కలను నెరవేర్చడానికి తీసుకున్న చర్య మాత్రమేనని ఆమె విమర్శించారు. ఈ బిల్లులు ఎన్నికల కమిషన్కు అతిగా అధికా రాలు కట్టబెడతా యని పేర్కొన్నా రు. ప్రజలు ఐదు సంవత్సరాల పాటు ప్రభుత్వాన్ని ఎంచుకునే హక్కును ఈ జమిలి ఎన్నికల ద్వారా హరించరాదని ఆమె స్పష్టం చేశారు. ఈ బిల్లులు పరోక్షంగా అధ్యక్ష శాసన విధానాన్ని ప్రవేశ పెట్టడమేనని, ప్రజల ఓట్ల విభజన ద్వారా ప్రభుత్వానికి రాజకీయంగా సవాలు తలపెడతాయని అన్నారు. మంగళ వారం 461 మంది ఎంపీలు హాజరైనప్పటికీ, రాజ్యాం గ సవరణకు అవసరమైన రెండు-మూడవ వంతు మెజారిటీ (307 ఎంపీల ఓట్లు) ప్రభుత్వానికి లభించలేదని ఆమె తెలిపారు. మంగళవారం ఈ బిల్లులపై ఓటింగ్ జరిగి ఉంటే, బిల్లులు ఆమోదం పొందేవి కావని వివరించారు. ఇది కొత్త పార్లమెంట్ భవనంలో తొలిసారి ఎలక్ట్రానిక్ ఓటింగ్ సిస్టమ్ ఉపయోగించిన సందర్భమని, ఈ బిల్లులకు కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకం వ్యక్తం చేసిందని ఆమె అన్నారు.

పోలీసుల అదుపులో గోపాలస్వామి

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేలు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గోపాల్ స్వామి పోలీసులు అదుపు లోకి తీసుకున్నారు. గత నెలలో గోపాల స్వామి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసిన పోలీసులు కేసు నమోదు కావడంతో అజ్ఞాతం లోకి వెళ్ళిన గోపాలస్వామి 20 రోజులకు పోలీసు లు గాలింపు చర్యలు చేపట్టి గోపాలస్వామిని పట్టుకోవడానికి సిఐ రాజగోపాల్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి హైదరాబాదులో అదుపులోకి తీసుకున్నారు. కేసులో మరో నలుగురు కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

జాతీయ స్థాయికి ఎంపికైన ఎస్‌వి కళాశాల విద్యార్థి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఈ నెల 14 నుండి 17 వరకు గుంటూరు జిల్లా నరసరావు పేటలో జరిగిన రాష్ట్ర స్థాయి 68 వ ఇంటర్ డిస్ట్రిక్ బేస్ బాల్ హోరాహోరీగా జరిగిన పోటీలలో ఎస్ వి జూనియర్ కళాశాల విద్యార్థి మోసిన అరవింద్ జాతీయ స్థాయికి బేస్ బాల్ పోటీలకు ఎంపికైనారని ప్రిన్సిపాల్ ఎస్ఎన్ శ్రీనివాసులు, డైరెక్టర్ వసుంధర, పిఇటి పుల్లారావు పాత్రికేయులకు తెలిపారు. 13, 14 జనవరి 2025లో మహారాష్ట్ర లో జరిగే బేస్ బాల్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని ఎస్ వి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, డైరెక్టర్, పిఇటి, అధ్యాపక బృందం తదితరులు అభినందించారు.

అక్రమ కేసులను మాఫీ చేయాలి

మంత్రిని కోరిన మాజీ మండలాధ్యక్షులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అరాచక పాలనలో తెలుగుదేశంపార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకులపైన, కార్యకర్తలపైన వైసిపి ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను తక్షణం స్పందించి రద్దు చేయించి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను, నాయకులను ఆదుకోవాల ని టిడిపి సీనియర్ నాయకులు చిట్వేల్ మాజీ మండల అధ్యక్షులు లారీ సుబ్బరాయుడు బుధవారం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాసంలో మానవ వనరుల అభివృద్ధి ఐటి కమ్యూనికేషన్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు దృష్టికి తీసుకుపోయి వివరించారు. చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపిన సమయంలో నిరాహార దీక్షలు చేపట్టిన సమయంలో పోలీసులు అక్రమ కేసులు నమోదు చేసి ఇబ్బందులు పెట్టారని మంత్రి దృష్టికి తీసుకుపోయామని లారీ సుబ్బరాయుడు పాత్రికేయులకు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి అన్ని కష్ట, నష్టాలకు ఓర్చుకుని పనిచేస్తున్న నాయకులను గుర్తించి న్యాయం చేయాలని మంత్రిని కోరారు. పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నామని మంత్రికి వివరించారు. మంత్రి సానుకూలంగా స్పందించి పార్టీకోసం కష్టపడ్డ వారికి తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని లారీ సుబ్బరాయుడు పాత్రికేయులకు తెలిపారు.

పరిశుభ్రమైన గ్రామాలుగా తీర్చిదిద్దాలి

విశాలాంధ్ర-రామాపురం : ప్రస్తుతం మండలంలో అన్ని గ్రామాలను పరిశు భ్రత గ్రామాలుగా తీర్చిదిద్దాలని కడప డిప్యూటీ సీఈవో మైథిలి అన్నారు. స్థానిక మండల పరిషత్ సభ భవనంలో బుధవారం గ్రామాల అభివృద్ధి పైన సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామస్థాయి అధికారులు గ్రామాల అభివృద్ధిపై దృష్టి సాధించాల న్నారు. గ్రామాల్లో నిరుపేదలు లేకుండా స్వయం సహాయక సంఘాల ద్వారా చిన్న చిన్న కుటీర పరిశ్రమల ద్వారా పరిశ్రమలకు ప్రోత్సహించాలన్నారు గ్రామాల్లో పరిశుభ్రత మరుగుదొడ్లు శు భ్రంగా ఉంచుకోవాలని అన్నారు బాలింతలకు గర్భవతులకు పౌష్టికా హారం అందించాలని ఆమె అన్నారు. మహిళ లపై జరుగు అత్యాచారాలపై నివారించ డానికి దృష్టి సాధించాల న్నారు. మహిళలను నిరక్షరాశులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో జాషువా. ఏవో చాంద్ బాషా. వీఆర్వోలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

దళితుల భూముల ఆక్రమణపై వైసీపీ నేత గోపాలస్వామి అరెస్ట్

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూ రు డిఎస్పి కార్యాలయంలో డీఎస్పీ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ బద్వేల్ చెన్నంపల్లె రెవిన్యూ గ్రామం సర్వేనెంబర్ 1754/2 తమ భూముల అక్రమంగా రిజిస్టర్ చేసుకున్నారంటూ బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన మేడిమాల సుశీల బద్వేల్ మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాల స్వామిపై బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్ లో ఎస్సీ, ఎస్టీ కేసు నమోదుచేశారు.ఈ నేపథ్యంలో గత 20 రోజులుగా పరారీలో ఉన్న బద్వేల్ మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాలస్వామి హైకోర్టులో బెయిల్ కోరకు పిటిషన్ వెయడంతో మంజూరు కాకపోవడంతో నిన్నటి దినం హైదరాబాద్ లో బద్వేల్ అర్బన్ పోలీస్ లకు లొంగి పోయిన బద్వేల్ మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాలస్వామి మరో ఇద్దరి ని అదుపులోకి తీసుకున్నరు. ఈ సమావేశంలో అర్బన్ సీఐ రాజగోపాల్ పాల్గొన్నారు.